విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

ఆదివారం 16 మార్చి 2025 8 పేజీలు

అమరావతిలో ఘనంగా శ్రీనివాస కళ్యాణం

- హాజరైన గవర్నర్, సీఎం, టీటీడీ చైర్మన్, మంత్రులు

విశాలాంధ్ర బ్యూరో - అమరావతి : రాజధాని అమరావతిలోని వెంకటపాలెంలో శ్రీవెంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. వేలాదిగా తరలివచ్చిన భక్తులతో అధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఆలయ ప్రాంగణం వద్ద తిరుమల ఆలయ నమూనా గోపురాలతో విశాలమైన వేదిక ఏర్పాటు చేసి స్వామి వారి కల్యాణాన్ని నిర్వహించారు. విద్యుత్ దీప కాంతులు, పుష్పాలంకరణ, పచ్చని తోరణాలు, దశావతార కటౌట్లతో ప్రాంగణాన్ని సుందరంగా అలంకరించారు. స్వామివారి కల్యాణ మహోత్స వానికి రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దంపతులు, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రులు హాజరయ్యారు. తొలుత ఆలయం వద్దకు చేరుకున్న సీఎం నారా చంద్రబాబు నాయుడుకు టిటిడి చైర్మన్ బీఆర్ నాయుడు, బోర్డు సభ్యులు,

- మిగతా 2 లో

జీఎంసీకి వెల్ఫేర్ సెంటర్ స్థలం

సీపీఐ బృందం అభ్యర్థన మేరకు స్థలాన్ని పరిశీలించిన కేంద్రమంత్రి పెమ్మసాని

విశాలాంధ్ర - గుంటూరు కలెక్టరేట్ : స్థలాన్ని పరిశీలించాలంటూ ఇటీవల సీపీఐ బృందం చేసిన అభ్యర్థన మేరకు గుంటూరు నగరం కాకుమానువారితోటలోని కార్మిక శాఖ స్థలం వెల్ఫేర్ సెంటర్‌ను కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నశీర్ అహ్మద్‌తో కలిసి శనివారం పరిశీలించారు. పరిశీలనకు వచ్చిన కేంద్ర మంత్రిని సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి ఆధ్వర్యంలో నాయకులు, స్థానిక ప్రజలు కలిశారు. నిరుపయోగంగా ఉన్న వెల్ఫేర్ సెంటర్ స్థలాన్ని ప్రజాప్రయోజనార్థం వాడుకలోకి తీసుకువస్తే పరిసర ప్రాంత ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. గత పదేళ్ళుగా తాము ఈ స్థలం అభివృద్ధికి ప్రయత్నం చేస్తున్నామని కేంద్ర మంత్రికి వివరించారు. గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో వెల్ఫేర్ సెంటర్ స్థలంలో ఆరు ఎకరాలు ప్రభుత్వ ఆసుపత్రికి కేటాయించారని, అక్కడ త్వరితగతిన ఆసుపత్రి నిర్మాణంతో పాటు మిగిలిన స్థలంలో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని కోరారు. అనంతరం కేంద్ర మంత్రి మీడియాతో మాట్లాడుతూ కార్మిక శాఖ స్కిల్

డెవలప్‌మెంట్ కోసం కానీ, కార్మికుల జీవనాధారం కోసం గాని ఆ రోజుల్లో కొంత స్థలాన్ని కేటాయించారని, అయితే అందులోని ఆరు ఎకరాలను ప్రభుత్వ ఆసుపత్రి కోసం కేటాయించగా, మిగిలిన స్థలం ప్రస్తుతానికి అందుబాటులో ఉందన్నారు. అయితే ఆ స్థలంలో కొందరు గంజాయి తాగుతూ, అరాచక, ఆగడాలకు పాల్పడుతున్నారని సీపీఐ బృందం ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థల పరిశీలన నిమిత్తం ఇక్కడకు రావడం జరిగిందన్నారు. ఆ స్థలాన్ని స్థానికులకు, ప్రజలకు ఉపయోగపడేలా వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుకుంటున్నారని చెప్పారు. గత ఐదేళ్ల పాలనలో జగన్‌మోహన్ రెడ్డి ఈ స్థలాన్ని కూడా తాకట్టుపెట్టి రుణాలు తీసుకోవాలని

- మిగతా 2 లో

రంజాన్ వేళలు

ఇఫ్తార్ : ఆదివారం సా॥ : 6:23
సహారి : సోమవారం ఉ॥ 4:56

దరిచేరని సాగర్ నీరు - 4లో

పెట్టుబడిదారీ వ్యవస్థ నిర్మూలన రూపకర్త కారల్‌మార్క్స్ - 4లో

ఇంటిస్థలంతో పాటు నిర్మాణానికి రూ,5లక్షలు ఇవ్వాలి - 8లో

అద్దె భవనాల్లో ప్రభుత్వ కార్యాలయాలు

◆ లక్షల్లో అద్దె చెల్లింపులు ◆ ప్రభుత్వ ఖజానాకు గండి

విశాలాంధ్ర - ఉయ్యూరు : ప్రజలకు అనునిత్యం మెరుగైన సేవలు అందించాల్సిన ప్రభుత్వ కార్యాలయాలు ఏళ్ల తరబడి ప్రైవేటు భవనాల్లో కూనరిల్లుతున్నాయి. అరకొర సౌకర్యాలు నడుమ ప్రజలకు సేవలు అందిస్తున్నాయి. ఈ క్రమంలో లక్షలాది రూపాయలు అద్దెల రూపంలో ప్రభుత్వం, ప్రజాధనాన్ని ప్రైవేటు పాలు చేస్తోందని ఆరోపణలు వెల్లువెత్తు తున్నాయి. ఉయ్యూరు పట్టణంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన కార్యాలయాలు మెండుగా ఉన్నాయి. ప్రజలకు సేవలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలంటే ప్రభుత్వ కార్యాలయాలు తప్పనిసరి. ఈ క్రమంలో ఉయ్యూరు మండల పరిషత్ కార్యా లయం మహిళా సమాఖ్య భవనంలో అద్దెకు ఉండగా, తాసిల్దార్ కార్యాలయం మార్కెట్ యార్డ్ గెస్ట్ హౌస్‌లోను, ఆర్డీవో కార్యాలయం మార్కెట్ యార్డ్ మీటింగ్ హాల్లోను కొనసాగు తున్నాయి. వీటికి తోడు సివిల్ సప్లై మార్క్ఫెడ్ భవనాలు సైతం మార్కెట్ యార్డ్ లోని కొనసాగుతున్నాయి. వీటికి తోడు సెంట్రల్ ఎక్సైజ్, స్టేట్ ఎక్సైజ్ లతోపాటు లేబర్, పోస్టల్ సబ్ ట్రెజరీ, రిజిస్టర్ ఆఫీస్‌లు అద్దె భవనంలోనే సుమారు 20 సంవత్సరాలుగా ప్రజలకు సేవలందిస్తున్నాయి. నూతనంగా ఏర్పడిన డీఎల్పిఓ ఆఫీస్ , వెలుగు కార్యాలయం, డి ఎల్ డి వో కార్యాలయం, ఆర్టీవో కార్యాలయం , విద్యుత్‌శాఖ డిఈ ఈ కార్యాలయం రైతు బజార్‌తో పాటు ఉయ్యూరు పట్టణంలో సుమారు పది వార్డు సచివాలయాలు, మండ లంలో ముదునూరు, పంచాయతీ కార్యాలయం పాటు చివరకు న్యాయస్థానం (ఉయ్యూరు జూనియర్ సివిల్ కోర్టు) సైతం అద్దె భవనాల్లో దర్శనమిస్తున్నాయి. స్థానికేతరులు పాలకులు కావడంతో, వారికి పట్టణం పట్ల చిత్తశుద్ధి లేకపోవడంతో ఏళ్ల తరబడి ప్రైవేటు భవనాల్లో ప్రభుత్వం కార్యాలయాల్లో నిర్వహిస్తూ కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని

- మిగతా 2 లో

చైతన్య స్ఫూర్తి హక్కులకు దిక్సూచి

- హక్కులపై అవగాహనకు వినూత్న కార్యక్రమాలు
- కలెక్టర్ డాక్టర్ జీ.లక్ష్మీశ

విశాలాంధ్ర - విజయవాడ (కృష్ణలంక) : చైతన్య స్ఫూర్తి హక్కులకు దిక్సూచి అని వినియోగదారులు తమ హక్కులపై తప్పనిసరిగా అవగాహన పెంపొందించుకుని హక్కులను పరిరక్షించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జీ.లక్ష్మీశ సూచించారు. ప్రపంచ వినియోగదారులు హక్కుల దినోత్సవం సందర్భంగా స్థానిక కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు చేసిన వస్తువులు నాణ్యత, పరిమాణం, ధర ప్రమాణాలకు తగిన సమాచారం కలిగి ఉండటమే కాకుండా దుష్ప్రవర్తనకు వెతిరేకంగా రక్షింపబడే హక్కు వినియోగదారుని హక్కన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ వినియోగదారులేనని నిత్య జీవితంలో రోజూ ఏదోక వస్తువును కొనుగోలు చేయటం జరుగుతుందన్నారు. మార్కెట్‌లో లభించే వివిధ రకాల వస్తువుల నాణ్యత, సరైన ప్రమాణాలతో రూపొందాయనే అంశంపై

- మిగతా 2 లో

పేదలందరికీ ఇళ్ల స్థలాలివ్వాలి

పల్నాడు జిల్లా సీపీఐ కార్యదర్శి మారుతీ వర ప్రసాద్

విశాలాంధ్ర - నరసరావుపేట : భారత కమ్యూనిస్టు పార్టీ పల్నాడు జిల్లా సమితి ఆధ్వర్యంలో నరసరావుపేట పట్టణంలో ఇళ్ల స్థలాల కోసం పేదలు పెద్దయెత్తున ర్యాలీ నిర్వహించి కదం తొక్కారు. సీపీఐ కార్యాలయం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ఎత్తున సిపిఐ శ్రేణులు ఇళ్ల స్థలాల అర్జీదారులు శనివారం ప్రదర్శన నిర్వహించారు. కలెక్టర్ ఆఫీసు వద్ద జరిగిన సభలో సిపిఐ జిల్లా కార్య దర్శి మారుతీ వర ప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం హామీలు ఇచ్చిన మేరకు ప్రతి పేదవాడికి పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో మూడు

- మిగతా 2 లో

ప్లాస్టిక్ సంచుల వాడకంపై నిరంతర నిఘా

విశాలాంధ్ర - ఉయ్యూరు : ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలను మరింతగా ప్రచారం చేయాల్సిందని సంపూర్ణ ప్లాస్టిక్ రహిత గ్రామాలను ఏర్పాటు చేయడంలో సమిష్టి కృషి అవసరమని కృష్ణా జిల్లా కలెక్టర్ డీ.కే బాలాజీ అన్నారు. మండలంలోని పెదవోగిరాల గ్రామంలో శనివారం జరిగిన స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ఆయన జిల్లా అధికారులతో కలిసి పాల్గొన్నారు. ప్లాస్టిక్ వాడటం వల్ల భూమితో పాటు, ప్రాణకోటి కి తీవ్ర నష్టం వాటిల్లు

- మిగతా 2 లో

ఘనంగా శ్రీనివాస కళ్యాణం

(మొదటిపేజీ తరువాయి)

టిటిడి ఈవో జె.శ్యామలరావు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి సాంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయం వద్దకు చేరుకున్న రాష్ట్ర గవర్నర్ నజీర్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, టిటిడి ఛైర్మన్, బోర్డు సభ్యులు స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి ధ్వజస్తంభం, గరుడ ఆళ్వార్ వద్ద నమస్కరించి, శ్రీవారి సన్నిధికి చేరారు. మహా మండపంలో గవర్నర్, ముఖ్యమంత్రికి టిటిడి ఛైర్మన్, టిటిడి ఈవో, టిటిడి అదనపు ఈవో శ్రీవారి తీర్థప్రసాదాలు, శ్రీవారి చిత్రపటాలను అందించారు. కళ్యాణ మహోత్సవం సందర్భంగా స్వామివారికి చంద్రబాబు దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా టిటిడి ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలం కరణలతో శోభాయమానంగా విరాజిల్లు తోంది. ఆలయం చుట్టూ ఏర్పాటు చేసిన దేవతామూర్తుల విద్యుత్ దీపాల కటౌట్లు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. శ్రీవారి ఆలయ ప్రాంగణం చుట్టూ మొత్తం 17 విద్యుత్ దీపాల కటౌట్లు ఏర్పాటు చేశారు. రాజధాని పరిధిలోని గ్రామాల భక్తుల కోసం ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు

నిరంతర నిఘా

(మొదటిపేజీ తరువాయి)

తుందని, గ్రామాల్లో ప్లాస్టిక్ సంచులు వాడకంపై నిరంతర నిఘా అవసరమని చెప్పారు. ప్లాస్టిక్ సంచుల స్థానే గుడ్డ, నారసంచులు వాడాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న పారిశుధ్య పనులను పర్యవేక్షించిన ఆయన స్వయంగా డ్రైనలు శుభ్రపరచి బ్లీచింగ్ చల్లారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి జే అరుణ, జిల్లా హార్టికల్చర్ అధికారి మరియు మండల ప్రత్యేక అధికారి జ్యోతి,మండల తహసిల్దార్ తో పాటు, ఎంపీడీవో శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి కృపాకర్‌ను ఆయన ప్రశంసాపత్రంతో సత్కరించారు. గండిగుంట గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఉయ్యూరు ఆర్డిఓ, తహశీల్దార్ గ్రామ కార్యదర్శి సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు . పలు గ్రామాలలో పట్టణంలోని పలు వార్డుల్లో ఈ కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. కలవపాముల గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు సచివాలయ సిబ్బంది, కార్యదర్శి సాయిబాబు నేతృత్వంలో విద్యార్థులు స్వచ్ఛత ర్యాలీ నిర్వహించారు.

సెలవు దినాల్లోనూ పన్ను చెల్లింపు కౌంటర్లు పనిచేస్తాయి

విశాలాంధ్ర - విజయవాడ కార్పొరేషన్ : సెలవు దినాల్లో కూడా నగరంలోని పన్ను చెల్లించేకు క్యాష్ కౌంటర్లు అందుబాటులో ఉంటాయని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. నగర ప్రజలు ఆస్తి, ఖాళీ స్థలాలు, డ్రైనేజీ, త్రాగునీటి పన్నులు చెల్లించేందుకు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని క్యాష్ కౌంటర్లు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. మార్చి 31 వరకు నగర ప్రజలు తమ తమ అసెస్మెంట్లకు ఉన్న పన్నులు వడ్డీ పడకుండా సకాలంలో చెల్లించాలని కోరారు. దీర్ఘ కాలంగా పన్నులు చెల్లించని వారికి డ్రైయినేజీ, త్రాగునీటి కనెక్షన్ తొలగించటం జరుగుతుందని ప్రజలు గమనించి నగరపాలక సంస్థకు చెల్లించాల్సిన పన్ను బకాయిలు త్వరితగతిన చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని సూచించారు.

అగ్నిప్రమాదంలో ఇల్లు దగ్ధం

విశాలాంధ్ర - వీరులపాడు: మండలంలోని చట్టన్న వరం గ్రామంలో శనివారం జరిగిన అగ్నిప్రమాదంలో మాతంగి మాధవరావు ఇంటిలో జరిగిన అగ్ని ప్రమాదం లో ఇల్లు పూర్తిగా దహనమైంది. ఈ ప్రమాదంలో టీవీ, రెండు మంచాలు ,ఫ్యాన్లు, ఆధార్ కార్డులు వంట సామాను పూర్తిగా దహనమైనట్లు వారు తెలిపారు.

జీఎంసీకి...

(మొదటిపేజీ తరువాయి)

పయత్నించారని, కానీ కుదరలేదని అన్నారు. అయితే ప్రజాప్రయోగం కోసం కార్మిక శాఖ ఆధీనంలో ఉన్న ఈ స్థలాన్ని నగరపాలక సంస్థకు అందజేసేలా ప్రణాళికలు రచిస్తున్నామని, కచ్చితంగా ప్రజలకు ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆరు ఎకరాల స్థలానికి ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ పరిశీలనలో డిప్యూటీ మేయర్ షేక్ సజీల, నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, జీజీహెచ్ సూపరింటెండెంట్ రమణ యశస్వి, స్టేట్ మైనారిటీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మద్దిరాల మ్యాని, కార్పొరేటర్లు ముప్పవరపు భారతి, పోతురాజు సమత తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలివ్వాలి

(మొదటిపేజీ తరువాయి)

సెంట్లు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని, రాష్ట్రవ్యాప్తంగా నిలిచిపోయి ఉన్న టిడ్కో గృహాలను మౌలిక వసతులు ఏర్పాటు చేసి అర్హులైన పేదలందరికీ టిట్కో గృహాలను పంపిణీ చేయాలని ఎన్నికల అప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు కి అర్జీల సమర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు షేక్ హుస్సేన్, కాసా రాంబాబు జిల్లా కమిటీ సభ్యులు సిపిఐ వినుకొండ నియోజకవర్గ కార్యదర్శి శ్రీనివాసరావు, రైతు సంఘం నాయకులు ఉలవలపూడి రాము, చిలకలూరిపేట సిపిఐ నియోజకవర్గ ఇన్చార్జి కార్యదర్శి తాళ్లూరి బాబురావు మాచర్ల నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి ఎం.శ్రీనివాస్ రెడ్డి, మహంకాళి సుబ్బారావు, పెదకూరపాడు నియోజకవర్గ కార్యదర్శి మునుగోడు శ్రీనివాసరావు, ఏ. పవన్ కుమార్, వైదన వెంకట్, రం గయ్య, పత్తిపాటి నాగరాజు, మాచర్ల బాబురావు, కారంపూడి షేక్ సైదా, నాగమణి, రామారావు పాల్గొన్నారు.

హక్కులకు దిక్సూచి

(మొదటిపేజీ తరువాయి)

వినియోగదారులు దృష్టి సారించాలన్నారు. వినియోగదారుడు ఏదైనా మోసానికి గురైతే ఉపేక్షించకుండా తమ హక్కులను పరిరక్షించుకోవాలన్నారు. మోసానికి వ్యతిరేకంగా మనం వేసే ఓ చిన్నడుగు ఎందరికో వెలుగు రేఖవుతుందన్నారు. ఈఏడాది సుస్థిర జీవనశైలికి మార్పుగా ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్స వాన్ని జరుపుకుంటున్నామన్నారు. వినియోగదారుల హక్కుల పరిరక్షణలో స్వచ్ఛంద సంస్థలు కూడా కీలక భాగస్వాములవున్నాయని, అధికారులు కూడా ఫిర్యాదు వచ్చినప్పుడు మాత్రమే కాకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తొలత కలెక్టరేట్‌లో పౌరసరఫరాల శాఖ ఏర్పాటు చేసిన దీపం-2 పథకం, ఆహార భద్రత ప్రమానాలు, తూనికలు కొలతల శాఖ ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో లక్ష్మీనరసింహం, డీఎస్‌వో పాపారావు, లీగల్ మెట్రాలజీ అధికారి కృష్ణ చైతన్య, ఫుడ్ ఇనస్పెక్టర్ రమేష్‌బాబు పాల్గొన్నారు.

అద్దె భవనాల్లో ప్రభుత్వ కార్యాలయాలు

(మొదటిపేజీ తరువాయి)

ప్రైవేటు పాలు చేస్తున్న పరిస్థితులు నెలకొన్నాయి. శాఖల మధ్య సమన్వయ లోపం అన్ని ప్రభుత్వ శాఖలు కావడం తో అద్దె బకాయిలు కోట్లకు చేరినాయి. ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యల్లో భాగంగా అన్ని కార్యాలయాలకు ప్రభు త్వ భవనాలు ఏర్పాటు చేయాలని ప్రజాధనం దుర్వినియోగం కాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

దాతల సాయానికి శాపం..

ప్రజాసేవలో భాగంగా ఓ దాత దాతృత్వంతో లక్షలాది రూపాయలు విలువచేసే భూమిని ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి గండిగుంట శివారు కాకాని నగర్ లో ఉచితంగా దానం చేశారు . సుమారు 10 సంవత్సరాల క్రితం ఉయ్యూరు శివారు కాకాని నగర్ ప్రాంతంలో ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి దాతృత్వంతో సుమారు ఎకరం భూమిని దానంగా ఇచ్చి ప్రభుత్వ కార్యాలయాలకు రిజిస్ట్రేషన్ చేశారు. నాటినుండి నేటి వరకు కార్యాలయాల నిర్మాణంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడంతో దాతల ఆశయానికి శాపం పట్టుకుంది. ఆ ప్రాంతంలో తాసిల్దార్ , మండల పరిషత్, ఐసిడిఎస్, ఉయ్యూరు సర్కిల్ పోలీస్ స్టేషన్ తో పాటు రూరల్ స్టేషన్ లు నిర్మించేందుకు స్థలాన్ని కేటాయించారు. ప్రభుత్వం నిర్మాణానికి సొంత నిధులు కేటాయించగా అసంపూర్తిగానే నిర్మాణ దశలో దర్శనమిస్తున్నాయి. ప్రజా సేవలో భాగంగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టి దాతల సాయాన్ని ప్రజాసేవకు ఉపయోగపడేలా ప్రభుత్వ కార్యాలయాలను నిర్మించాలని కోరుతున్నారు. ఉన్నతాధికారుల చర్యలతో ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం వేగవంతంగా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

రౌడీ షీటర్ దారుణ హత్య

- ఇటుకలతో కొట్టి చంపిన వైనం

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: విజయవాడ ఇబ్రహీపట్నం ఫెర్రీలో దారుణం జరిగింది. నలుగురు మధ్య వివాదం చెలరేగింది.దీంతో ఘర్షణ పడ్డారు. పర స్పరం రాళ్లతో కొట్టుకున్నారు. ఈఘటన లో కంచికచర్లకు చెందిన రౌడీ షీటర్ దారుణ హత్యకు గురయ్యాడు. అనంతరం మిగిలిన ముగ్గురు అక్కడి నుంచి పారిపో యారు. సేకరించిన సమాచారం ప్రకారం ఇబ్రహీపట్నం ఆర్టీసీ కాలనీకి చెందిన వెంకటేశ్వరరావు అలియాస్ వెంకట్(43) అదే ప్రాంతానికి చెందిన మరో ముగ్గురితో కలిసి అర్ధరాత్రి ఫెర్రీలో మద్యం సేవించాడు. అక్కడి ఇరు వురికి వివాదం చోటుచేసుకుంది. ముగ్గురు కలిసి వెంకటేశ్వరరావు ముఖం పై దాడిచేసి ఇటుకలతో కొట్టి చంపారు. తీవ్ర గాయాలతో ఉన్న అతనిని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఉదయం మృతి చెం దాడు. సమాచారం అందుకున్న ఇబ్రహీపట్నం పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. హత్యకు పాల్పడిన ముగ్గురి కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఆ ముగ్గురిలో ఇబ్రహీపట్నం పోలీస్ స్టేషన్‌కు చెందిన రౌడీ షీటర్ ఉన్నట్లు సమాచారం. పోలీసులు కేసు నమోదు చేసి నిందితుల కోసం గాలిస్తున్నారు.

వినియోగదారుల చట్టాలపై అవగాహన

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): వస్తువులోనూ, సేవల్లోనూ లోపం లేకుండా సరైన ధర, తూకం, నాణ్యత, స్వచ్ఛత కలిగినవి పొందే హక్కుల వినియోగదారులకు చట్ట కల్పించిందని ఎన్టీఆర్ జిల్లా కన్స్యూమర్ కమిషన్ ఛైర్మన్ నేలపూడి చిరంజీవి, సభ్యులు వెంకట రమణ అన్నారు. శనివారం బీఆర్‌టీయస్ రోడ్డులోని హెల్పింగ్ టు గధర్ కార్యాలయంలో హెల్పింగ్ టు గెధర్, డాక్టర బ్రహ్మదేశం సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం పై అవగాహన కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు చేసిన వస్తువులు, పొందే సేవలు వినియోదారుల రక్షణ అవసరాలు తీర్చడమే కాకుండా సుదీర్ఘ కాలంగా మన్నేలా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ వినియోదారుల చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. వినియోదారులకు అన్యాయం జరిగితే కమిషన్ దృష్టిలో తీసుకెళ్లితే వెంటనే న్యాయం జరుగుతోందన్నారు. వస్తువులు కొనుగోలు చేసిన తరువాత ప్రతి ఒక్కరూ బిల్లు తీసుకోవాలని చెప్పారు. ఈ అవగాహన కార్యక్రమంలో సొసైటి అధ్యక్షుడు డాక్టర్ బ్రహ్మ దేశం, సొసైటి కోశాధికారి గుర్రం ఏడుకొండలు, ట్రస్ట్ అధ్యక్షురాల డాక్టర్ నాగ మల్లేశ్వరి, ప్రధాన కార్యదర్శి యస్ కె షఫి, కోశాధికారి రహీమా, సభ్యులు హేమంత్ రావు, సాయి పాల్గొన్నారు.

జిల్లాను అన్నిరంగాల్లో అగ్రగామిగా నిలపాలి

జిల్లా ప్రత్యేకాధికారి జయలక్ష్మి



విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : అధికారుల సమిష్టి కృషితో జిల్లాను అన్నిరంగాల్లో అగ్రగామిగా నిలపాలని జిల్లా ప్రత్యేకాధికారి జి.జయలక్ష్మి అన్నారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలో అన్నిశాఖల జిల్లా అధికారులతో ఆమె తొలి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రాధాన్యత రంగాలు, కార్యక్రమాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. నిర్దేశించిన లక్ష్యాలు నూరు శాతం అమలవ్వాలన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత పథకాల లబ్ధిని అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ అందించాలన్నారు. క్షేత్ర స్థాయిలో అమలు తీరును పరిశీలించి లోపాలను సరిదిద్దుకోవాలన్నారు. ప్రతి నెలా ప్రణాళిక బద్ధంగా ముందస్తు టూర్ ప్రోగ్రామ్‌ను నిర్దేశించుకుని పర్యటిస్తే క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించుకోవచ్చన్నారు. ప్రధానంగా వ్యవసాయ రంగం దాని అనుబంధ రంగాలైన ఉద్యానవనం, సెరీకల్చర్, ఫిషరీస్ రంగాల్లో సమన్వయానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ విధానం, ఇతర మార్గాల ద్వారా నమోదవుతున్న అర్జీలకు నాణ్యత తో కూడిన పరిష్కారం చూపాలని ఆదేశించారు. పరిష్కరించిన అర్జీలపై ఐవీఆర్ఎస్ ద్వారా లబ్దిదారులతో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయం తీసుకోవాలన్నారు. ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూర్చే కమర్షియల్ టాక్స్, ఎక్సైజ్, మైన్స్ తదితర వాఖలకు జిల్లా స్థాయిలోనే లక్ష్యాలను నిర్దేశించుకుని ఆదాయాన్ని సమకూర్చాలన్నారు. సెక్టార్ వారీగా సమీక్ష సమావేశాలు నిర్వహించి వాటి ప్రగతిని పరిశీలించటం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా.జీ.లక్ష్మీశ, నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర, డీఆర్వో లక్ష్మీనరసింహం, సీపీవో శ్రీలత పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలి

విశాలాంధ్ర - వీరులపాడు: ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించి పర్యావరణ పరిరక్షణకు, భావి తరాల భవిష్యత్తుకు నాంది పలకాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల ప్రత్యేక అధికారి షేక్ శుభాని అన్నారు. మండ లంలోని పొన్నవరం గ్రామంలో జరిగిన స్వర్ణాంధ్ర, స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కేంద్రం జురీరులో ఈవోపీఆర్డి సీతారామ రాజు అధ్యక్ష తన సర్పంచ్ రమావత్ కోటి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అరుంధతి దేవి, తహసిల్దార్ షేక్ హుస్సేన్, యు పి ఆర్ డి సీతారామరాజు, మండల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బి రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆకస్మిక దాడులు

విశాలాంధ్ర - గూడూరు : ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ ఎన్ఫోర్స్మెంట్ విజయవాడ, వై.శ్రీనివాస చౌదరి, ఆదేశాల మేరకు పి.వెంకటేశ్వరమ్మ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో సిబ్బంది మచిలీపట్నం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో, గూడూరు మండలం, పోసినవారిపాలెం గ్రామంలో ఆకస్మిక దాడులు శనివారం నిర్వహించారు. గంజాల ప్రవీణ్ అనే వ్యక్తికి చెందిన 20లీటర్ల నాటు సారా, సుమారు 200లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసంచేసి వారిపై కేసు నమోదు చేసి, స్టేషన్ కి అప్పగించారు. ఈ దాడుల్లో సబ్ ఇన్స్పెక్టర్ ఎం.రామ శేషయ్య , ఎస్.వినోద్ ఈసి పాల్గొన్నారు

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టం చేయాలి

విశాలాంధ్ర - విజయవాడ (గాంధీనగర్) : ప్రస్తుత శాసనసభ సమావేశాల్లోనే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టం చేయాలని ఏపి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు వెంకటేశ్వర రావు మాదిగ ముఖ్యమంత్రి చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు. శనివారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యస్సీ రిజర్వేషన్ వర్గీకరణ చట్టం చెయ్యటానికి జాప్యం చేస్తున్న తరుణంలో మాదిగ, రెల్లి, అనుబంధ కులాల వర్గీకరణ ప్రకారం అడ్మిషన్లు పొందే అవకాశం లేనందున మరో విద్యా సంవత్సరం కూడా నష్టపోయే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

స్వర్ణాంధ్ర నిర్మాణం కూటమి ప్రభుత్వానికే సాధ్యం

విశాలాంధ్ర - బంటుమిల్లి : రాష్ట్ర ప్రజలకు స్వచ్ఛమైన పరిపాలన అందించి ,రాష్ట్రాన్ని స్వచ్ఛంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దడం ఒక్క కూటమి ప్రభుత్వానికే సాధ్యమని బందరు పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలసౌరి ,పెడన నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణప్రసాద్ ,రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు బూరగడ్డ వేదవ్యాస్ అన్నారు .మండల పరిధిలోని పెదతుమ్మిడి గ్రామంలో మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధిహామీ పథకం నిధులతో గ్రామసచివాలయానికి 28 లక్షల 60 వేల నిధులు ,రైతు భరోసా కేంద్రానికి రూ.23.94 లక్షల నిధులు కేటాయించి నూత నంగా నిర్మించిన భవనాలను శనివారం వారు ప్రారంభిం చారు .ఈ సందర్భంగా వారు మాట్లడుతూ గత ప్రభుత్వం రాష్ట్రాన్ని ,రాష్ట్ర ప్రజలను అయోమయంలోకి ,అంధకారంలోకి నెట్టేసి అభివృద్ధి అంటే ఏమిటోకూడా తెలియకుండా రాష్ట్రాన్ని దోచుకుంటూ ,ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి పరిపాలన సాగించారని అన్నారు . స్వచ్ఛంద్ర పేరుతో గ్రామాలను సుందరవదనంగా తీర్చిదిద్దడమే ప్రధాన ధ్యేయంగా అహర్నిశలు కూటమి ప్రభుత్వము శ్రమిస్తుంద న్నారు . గ్రామల స్వచ్ఛత నిర్మాణానికి ప్రజలందరు అదికారులకు సహకరించి స్వచ్ఛంద్ర ప్రదేశ్ నిర్మాణానికి తోడు గా నిలబడాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపిడిఓ పి శైలజ కుమారి ,గ్రామ సర్పంచ్ అర్ద యశోదమ్మ,గ్రామ కార్యదర్శి శ్రీనివాసరావు ,పంచాయతీ రాజ్ శాఖధికారులు , కూటమి నాయకులు పాల్గొన్నారు

లక్ష్మీపురంలో క్యారీ బ్యాగుల నిషేధంపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - కృత్తివెన్ను, లక్ష్మీపురం గ్రామం పంచాయితీ పరిధిలో క్యారీ బ్యాగులు నిషేధం పై అవగాహన ర్యాలీని నిర్వహించారు. శనివారం గ్రామంలో విస్తృత స్థాయిలో క్యారీ బ్యాగ్ ల నిషేధంపై ప్రచారం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ సూచనలతో గ్రామంలో పూర్తిస్థాయిలో క్యారీ బ్యాగుల నిషేధానికి కృషి చేస్తున్నట్లు సర్పంచ్ సుబ్రహ్మణ్యం తెలిపారు. ప్రతి షాపు వద్ద క్యారీ బ్యాగుల నిషేధంపై హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామాన్ని పూర్తిస్థాయిలో పర్యావరణ హిత ప్రదేశంగా చేయా లని కృషి చేస్తున్నామని దీనికి అందరూ సహకరించాలని అందరూ కోరారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ యార్లగడ్డ శివరాంప్రసాదు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గుడివాడను అభివృద్ధి చేసుకుందాం : ఎమ్మెల్యే వెనిగండ్ల

విశాలాంధ్ర - గుడివాడ : ప్రజలందరు కలిసి సంకల్పిస్తేనే స్వచ్ఛ గుడివాడ రూపకల్పన సాధ్యమవుతుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. శనివారం పురపాలక సంఘం ఆధ్వర్యంలో మెయిన్ రోడ్డులోని మున్సిపల్ పార్కులో నిర్వహించిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పాల్గొన్నారు. తొలుత మున్సిపల్ ఉద్యోగులు, మెప్మా సిబ్బంది పార్కులో చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. అవగాహన లేమితో కొందరు ఎక్కడ పడితే అక్కడ చెత్త వెయ్యడం అలవాటుగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ బి.శ్రీనివాసరావు, టిడిపి నాయకులు పండ్రాజు సాంబయ్య, మున్సిపల్ ఉద్యోగులు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామ పంచాయితీ కార్యాలయము - జుజ్జూరు

వీరులపాడు మండలం, ఎన్టీఆర్ జిల్లా

టెండరు ప్రకటన తేదీ : 15-3-2025

ఎన్టీఆర్ జిల్లా, వీరులపాడు మండలం, **జుజ్జూరు గ్రామ పంచాయతీ** పరిధిలో రేటు కాంట్రాక్టు పద్ధతిపై రక్షిత మంచినీటి సరఫరా-01, వీధి దీపాలు రిపేరు పనులకు-01, పారిశుద్ధ్యం పనులకు-09, పారిశుద్ధ్య నిర్వహణ వాహన డ్రైవరు-01, మొత్తం 12 మంది వ్యక్తుల సేవలు వినియోగించుటకు ఆసక్తిగల వారి నుండి సీల్డ్ టెండర్లు పంచాయతీ కార్యదర్శి వారిచే గానీ, వారి అనుమతి పొందిన వారిచే గానీ, **ది.21-03-2025న మధ్యాహ్నం గం.12.00ల వరకు స్వీకరించబడును. అదే రోజు మధ్యాహ్నంగం.3.00లకు** సీల్డ్ టెండర్లు స్వీకరించబడును. టెండర్లు ధరావత్తు చెల్లించి తిరుగు రసీదు జత పరచగలరు. టెండర్ల కాలపరిమితి **01-04-2025 నుండి 31-03-2026 వరకు** అనగా ఒక సంవత్సర కాలానికి మాత్రమే. మిగతా వివరాలు కార్యాలయం పనిచేయు వేళలో తెలుసుకోనగలరు.

ప.నెం.	పని వివరము	కాలము	ధరావత్తు
1.	రక్షిత మంచినీటి సరఫరా, వీధి దీపాల రిపేరు పనులు, పారిశుద్ధ్యం నిర్వహణ, వాహన డ్రైవరు (మొత్తం-12)	ది.1-4-2025 నుండి 31-3-2026 వరకు	3000/-

గమనిక : గతంలో పనిచేసిన వారికి అనుభవమును బట్టి ప్రాధాన్యత ఇవ్వబడును.

సం/- శ్రీమతి రమావతు కోటి, సర్పంచ్, జుజ్జూరు
సం/- శ్రీ షేక్ మీర్జావలి, కార్యదర్శి, జుజ్జూరు

గ్రామ పంచాయితీ కార్యాలయం - వేములపల్లి, ఘంటశాల మండలం

టెండరు ప్రకటన తేది: 14-03-2025

కృష్ణాజిల్లా, ఘంటశాల మండలం వేములపల్లి గ్రామపంచాయతికి 2025-2026 సంవత్సర మునకు ఈ దిగువ తెలుపబడిన పనులు చేయుటకు రోజువారి కాంట్రాక్టు లేబర్ పద్ధతిపై (1) వ్యక్తి సేవలు అవసరమైనందున ది. 17-03-2025 తేది ఉదయం 11.00 గం॥ల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శి గారిచే గాని లేదా వారి అనుమతి పొందిన వారిచేగాని సీల్డు టెండర్లు స్వీకరించబడును. మరియు అదేరోజు మ. 2.00 గంటలకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో సదరు టెండర్లు తెరువబడును. మిగిలిన వివరాలు గ్రామ పంచాయతీ కార్యాలయం పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పోస్టు వివరము	వ్యక్తులు	టెండరు కాలము	ధరావతు
1.	రక్షిత మంచినీటి సరఫరా మోటార్ ఆపరేటర్ కం ఎలక్ట్రీషియన్	1	ది. 01-04-2025 నుండి ది. 31-03-2026 వరకు	రూ.2000 తత్సమానమైన హామీపత్రం

నోట్: సదరు టెండరు విషయములో గతంలో అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. గ్రామపంచాయతీ నిధుల నిల్వలను బట్టి పేమెంటు చెల్లించబడును.

సం/- ఆర్. సురేష్ కుమార్, కార్యదర్శి, గ్రామపంచాయతీ, వేములపల్లి.

రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం కమిటీ రద్దు

విశాలాంధ్ర - విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్రంలో విశ్వబ్రాహ్మల అభివృద్ధి సంక్షేమం కోసం విశ్వబ్రాహ్మణ రాష్ట్ర స్థాయి సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించుకుని పలు తీర్మానాలను ఆమోదించినట్టు విశ్వబ్రాహ్మణ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ వెంకట ప్రసాద్ తెలిపారు. శనివారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 9న రాష్ట్ర కమిటీ వస్తృతస్థాయి సమావేశం నిర్వహించి అందులో వచ్చిన సూచనలు మేరకు ప్రస్తుత ఉన్న రాష్ట్ర కమిటీలను రద్దు చేశామని, గత సంఘంలో పలు సంఘవ్యతిరేక నిర్ణయాలు, అవినీతి జరిగిందని అంతే కాకుండా అవినీతికి పాల్పడ్డట్లు గుర్తించామన్నారు. నూతన కమిటీని ఎన్నుకోవ టానికి 6 నెలలు కాలపరమితిని నిర్ణ యిస్తూ తీర్మాణం చేశామన్నారు. రాష్ట్రంలో ఎన్నికల కమిటీ చైర్మన్‌గా రాష్ట్ర కమిటీ బైలాను అనుసరిస్తూ గురజాడ ఆనంద్ కుమార్‌ను ఏకగ్రీవంగా ఆమోదించామన్నారు. ప్రజా స్వామ్య బద్ధంగా రాష్ట్రంలో బలమైన నాయ కత్వాన్ని ఎన్నుకునేందుకు త్వరలో ఎన్నికలు నిర్వహిస్తామని అన్నారు.

ప్లాస్టిక రహిత సమాజాన్ని నిర్మిద్దాం

విశాలాంధ్ర - విస్సన్నపేట టౌన్: ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించి, స్వచ్ఛత దిశగా అడుగేద్దామని పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు కోరారు. విస్సన్నపేటలో స్వచ్ఛతా కార్యక్రమంలో భాగంగా మండలపరిషత్తు ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. దీనిలో భాగంగా వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులతో కలసి ప్లాస్టిక్ గ్లాసులు, కవర్లు నిషేదిస్తున్నామని, వీటి విక్రయాలు, వినియోగం ఆపాలని ప్రచారం చేపట్టారు. కొన్ని దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు చేసి, వీటి వాడ కాన్ని నిలిపివేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సిహెచ్.చిన్నరాట్నాలు, తహశీల్దారు కె.లక్ష్మీ ల్యాణి, పంచాయతీ ఈవో హరికృష్ణకుమార్, ఆర్ఐ సుజాత, వెలుగు, నరేగా అధికారులు జమలయ్య, అనూ రాధ, వెలుగు ప్రతినిధి నాదెళ్ల నాగమణి, ఎంపీపీ పిల్లి మేర్సీ వనజాక్షి, కూటమి పార్టీలకు చెందిన పలువురు నాయకులు, జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

ఒరిజినల్ డాక్యుమెంట్స్ పోయినవి

ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ టౌన్, లంబాడీపేట, సాయిరాం థియేటర్ వద్ద, తమ్మిన కృష్ణ స్ట్రీట్, డోరు నెం.5-6-59/101రు కాపురస్తులు **తమ్మిన శంకరరావు గారి కుమారుడు తమ్మిన హరిబాబు,** వయస్సు: 44 సం॥లు., శ్రీ విజయవాడ జిల్లా రిజిస్ట్రారు వారి ఆఫీసులో 1వ పుస్తకం, **దస్తావేజు నెం.8413/2017**రుగా రిజిష్టరు కాబడిన స్థిరాస్తి విక్రయ దస్తావేజు రీత్యా నాకు సర్వహక్కులతో సంక్రమించిన స్థిరాస్తి అనగా విజయవాడ రూరల్ మండలం, జక్కంపూడి గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన, జక్కంపూడి గ్రామ **ఆర్.యస్.నెం. 259/5రు, ప్లాటు నెం. 11రు దాఖలా చ॥గ. 249-0**లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలమును నేను నా స్వాధీనమందుంచుకొని, సర్వహక్కులతో అనుభవించుచూ యున్నాను. నా స్థిరాస్తి తాలూకు ఒరిజినల్ దస్తావేజు, అందుకు సంబంధించిన లింకు ఒరిజినల్ దస్తావేజులను **ది.13-03-2025**వ తేదీన అనగా గురువారము సాయంత్రము 4 టు 5 గంటల మధ్యలో పై అడ్రస్ గల నా స్వంత ఇంటి నేను కవర్ నందు పెట్టుకొని సాయిరాం థియేటర్ మెయిన్ రోడ్డు నందు జిరాక్స్ నిమిత్తము నడుచుకొని వెళ్ళుచుండగా సదరు కవర్‌లో నుండి నా పేరుతో గల నెం. **8413/2017**రు గల ఒరిజినల్ విక్రయ దస్తావేజు యెచటనో జారి పడిపోయినవి. ఎంత వెతికిననూ నాకు దొరికియుండలేదు. సదరు దస్తావేజును నేను ఎక్కడ తనఖాగానీ, హామీగానీ యుంచలేదు. భవిష్యత్తులో సదరు దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల వారు దుర్వినియోగం చేస్తే వారిపై చట్టపరముగా క్రిమినల్, సివిల్ చర్యలు తీసుకోబడును. ఈ డాక్యుమెంట్ ఎవరికైనా దొరికితే దయచేసి ఈ ఫోన్ నెంబరు **9959131313**కు తెలుపగలరు.

టెండరు ప్రకటన

కృష్ణాజిల్లా, ఘంటశాల మండలం, దాలిపర్రు గ్రామ పంచాయితీలో 2025-26 సం॥నకు ఈ దిగువ షెడ్యూలు దాఖలా పనులు కాంట్రాక్టు లేబరు పద్ధతి పై (2) ఇద్దరు వ్యక్తులు సేవలు వినియోగించుకొనుటకు **ది.17-03-2025 సోమవారం ఉదయం 11 గంటలకు** గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద "సీల్డు టెండర్లను పంచాయితీ కార్యదర్శి వారిచే గాని లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని స్వీకరించ బడును.
సదరు టెండర్లను అదే రోజున మధ్యాహ్నం 3 గంటలకు హాజరైన టెండర్‌దారుల సమక్షంలో తెరువబడును. టెండరు షరతులు ఇతర విషయములు కార్యాలయం పనిచేయు వేళల యందు తెలుసుకొనవలెను.

వ. నెం.	పని వివరములు	కావలసినవారి సంఖ్య	టెండరు కాలపరిమితి	ధరావత్తు లేక తత్సమాన హామీ
1.	రక్షిత మంచి నీటిసరఫరా కం.ఎలక్ట్రీషియన్	01	1-4-2025 31-3-2026 వరకు	1000/- తత్సమా నమైన హామీ పత్రం
2.	స్వీపరు కం పారిశుద్ధ్య నిర్వాహకులు	01		

గమనిక : ఈ గ్రామ పంచాయితీ నిధుల నిల్వను బట్టి జీతములు పేమెంటు చెల్లించబడును.

(సం॥) దోకిపర్తి శాంతకుమారి, సర్పంచ్, గ్రా॥పం॥ దాలిపర్రు
(సం॥) కె.యస్. నాంచారమ్మ, కార్యదర్శి, గ్రా॥పం॥ దాలిపర్రు

విశాలాంధ్ర

తాగునీటి సమస్య పరిష్కారమే ప్రధాన లక్ష్యం

విశాలాంధ్ర - బంటుమిల్లి : మండల పరిధిలోని గ్రామల ప్రజలు తాగునీటి సమస్యతో బాధపడకుండా అధికారులు తగు జగ్రత్తలు తీసుకోవాలని, ఎవరైన నిర్లక్ష్యం వహిస్తే వారిపై చర్యలు తీసుకోంటా మని బంటుమిల్లి మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు వెలివెల తారా శశి జ్యోష్న కృష్ణ (చినబాబు) అధి కారులను హెచ్చరించారు . బంటుమిల్లి మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు వెలివెల తారా శశి జ్యోష్న కృష్ణ (చినబాబు) అధ్యక్షతన కార్యాలయ సమావేశ మందిరంలో జరిగింది. ఈ సమావేశానికి మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు వారివారి శాఖల నివేదికను ఎంపిటిసి సభ్యులకు ,గ్రామల సర్పంచ్ లకు వివరించారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మలిశెట్టి వెంకట రమణ మండల సాగునీటి సంఘం అధ్యక్షులు బొర్ర కాశీ ,వైస్ ఎంపిపి ఓడిమె చిన్నరిబాబు, ఇంచార్జ్ ఎంపిడిఓ శైలజా కుమారి , సిడిపిఓ సముద్రవేణి , ఎంపిటిసిలు , సర్పంచ్లు , అధికారులు పాల్గొన్నారు.

పెట్టుబడిదారీ వ్యవస్థ నిర్మూలన రూపకర్త కారల్ మార్క్స్

విశాలాంధ్ర - తిరువూరు : సీపీఐ కార్యాల యంలో సుంకర వీరభద్రరావు భవన్‌లో శుక్ర వారం పెట్టుబడిదారీ వ్యవస్థ నిర్మూలనకు వ్యతిరే కంగా పోరాడిన కారల్ మార్క్స్ 142వ వర్ధంతి ఘనంగా జరిగింది. సిపిఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తూము కృష్ణయ్య కారల్మార్క్స్ చిత్రప టానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తూము కృష్ణయ్య మాట్లాడుతూ ఇప్పటి వరకు ఉన్న మొత్తం సమాజ చరిత్ర వర్గ పోరాట చరిత్ర అని ఫ్రెడరిక్ ఎంగెల్స్‌తో కలిసి వ్రాసి 1848 లో ప్రచురించబడిన కమ్యూనిస్ట్ మానిఫెస్టో చెబుతుందని అన్నా రు. మార్క్స్ ప్రకారం, పెట్టుబడిదారీ విధానం , గుండెలో - బానిసలు యజమాను లకు వ్యతిరేకంగా, బానిసలు భూస్వాములకు వ్యతి రేకంగా, కార్మికులు యజమానులకు వ్యతిరేకంగా - అనే ఈ సంఘర్షణ అనివార్యంగా దానిని స్వీయ- నాశనానికి కారణమవుతుంది, తరువాత సోషలిజం, చివరికి కమ్యూనిజం ఉంటుందని అన్నారు. ఈనాడు అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం, ప్రభుత్వ రంగ సంస్థ లన్నీ నిర్వీర్యం చేసి ప్రైవేటుపరం చేసి పెట్టుబడిదారీ విధానాన్ని ప్రోత్సహిస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ కారల్ మార్క్స్ సిద్ధాంతా లకు అనుగుణంగా పెట్టుబడి దారీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ తిరువూరు నియో జకవర్గ కార్యదర్శి ఎస్కె నాగుల మీరా, ఎన్టీఆర్ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి చిలుకూరి వెంకటేశ్వర్రావు, సిపిఐ తిరువూరు పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ్, ఎన్టీఆర్ జిల్లా ఏఐవైఎఫ్ కార్యదర్శి ఎస్కె సుభాని, బాణాల అశోక్, ముత్త య్య, పాలకుర్తి సునీల్, తోట పిచ్చయ్య, యాకూబ్, బత్తుల వెంకటేష్, మాదాసు ప్రసాద్, గురుబ్రహ్మం, ఏఐటియుసి ఆటో వర్కర్స్ నాయకులు పాల్గొన్నారు.

గుండె జబ్బులపై అప్రమత్తత అవసరం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): గుండె సంబంధిత వ్యాధుల పట్ల అప్రమత్తత కలిగిఉండటం ద్వారా ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడుకోవచ్చని ప్రముఖ వైద్యులు పి.వి.ఆర్.ఎస్. సుబ్రహ్మణ్య శర్మ అన్నారు. కె.బి.ఎన్. కళాశాల ఎన్ ఎస్ ఎస్ విభాగం, రెడ్ రిబ్బన్ క్లబ్ సంయుక్త నిర్వహణలో శని వారం గుండె జబ్బులు, అవయవ దానం పై అవగాహన సదస్సు జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న సుబ్రహ్మణ్య శర్మ మాట్లాడుతూ వంశపారపర్యంగా గుండె వ్యాధి చరిత్ర కలవారు మరింత అప్రమత్తతగా ఉండాలని సూచిం చారు. ప్రతి రోజు వ్యాయామం, యోగా, నడకకు తగిన సమయం కేటా యించాలని, ఆహారపు అలవాట్లు, ధూమపానం, మద్యపానం అల వాటు ఉన్న వారికి రిస్క్ ఎక్కువగా ఉంటుందని వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లా డుతూ యువతరం సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని, చదువుతో పాటు ఆరోగ్య సంరక్షణకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. , ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్.సాంబశివరావు విద్యార్థుల చేత అవయవదాన ప్రతిజ్ఞ చేయించారు. ఆయుష్ హాస్పటల్ సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో హిందూ హై స్కూల్స్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారా యణరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామకృష్ణ, డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, పి.ఎల్.రమేష్, అధ్యాపకులు శాంతిబాబు తదితరులు పాల్గొన్నారు.

భావితరాల ఆరోగ్యమే స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్

విశాలాంధ్ర - నందిగామ : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని పట్టణ పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలన్నిటిలో నిర్వహించాలని మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి అన్నారు. నందిగామ శాసనసభ్యుల వారి కార్యాలయం, రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మున్సిపల్ కమిషనర్ ఈవి రమణ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ఆర్డీవో బాలకృష్ణతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్లాస్టిక్‌ని శాశ్వతంగా నిషేధిద్దామని, మనం నిత్యం వాడే అవసరాల కోసం ప్లాస్టిక్ కాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని ప్రజలను సూచించారు. నందిగామ మున్సిపల్ కార్యా లయం నుండి పట్టణ ప్రధాన రహదారి మీదుగా బాబు జగజ్జీవన్ రావ్ భవన్ వరకు ర్యాలీ నిర్వహించి జగజ్జీవన్ రావ్ భవన్‌లో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి వచ్చిన అందరితో ప్రతిజ్ఞ చేయించారు పర్యావరణ ప్రేమికులను దృశ్యాలవాలతో సన్మానించారు అంతకుముందు నందిగామ దేవినేని వెంకటరమణ ఏరియా హాస్పిటల్ నందు హాస్పటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావుతో కలిసి హాస్పటల్ ప్రాంగణమంతా స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ సురేష్ బాబు, మున్సిపల్ ఏఈ పని శ్రీనివాసరావు, కాకతీయ అపోలో విద్యాసంస్థల అధినేత కాపా రవీంద్రబాబు,పట్టణ అధ్యక్షులు ఏచూరి రామకృష్ణ,హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు,కూటమి నేతలు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రజకులపై కుల బహిష్కరణ దారుణం

- బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం డిమాండ్

విశాలాంధ్ర- మైలవరం : తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం చిడిపి గ్రామంలో రజకులపై కుల బహిష్కరణ దారుణమని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం అధ్యక్షులు బుద్ధవరపు వెంకటరావు, మైలవరం నియోజవర్గ రజక సంఘం అధ్యక్షులు తాళ్లూరు శేషగిరిరావులు శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గ్రామంలోని రజకులకు సంబంధించిన చెరువు గట్టు స్థలములో బీసీలు చెరువుగట్టు ఆక్రమించి షెడ్డును వేసి, దేవి ఆలయంలో నిర్మిస్తూ పాపన్న విగ్రహాన్ని కూడా పెట్టి రజక వృత్తిదారులకు ఇబ్బంది కలిగించే విధంగా చెరువులో వృత్తిని చేయకుండా చెరువులో చేపలు చచ్చిపోయే విధంగా విష పదార్థాలను కలిపి తదితర విషయాలపై హైకోర్టును ఆశ్రయించగా రజకులకు అనుకూలంగా తీర్పు వచ్చిందన్నారు. స్థానిక ఎమ్మెల్యేగానీ, రెవెన్యూ ,పోలీసు అధికారులు రజకులకు ఏమాత్రం సహకరించకుండా హైకోర్టు ఆదేశాలను పక్కనపెట్టారని తెలిపారు. రెండు రోజుల క్రితం సదరు బీసీలకు చెందినవారు రజకులతో మాట్లాడితే రెండు వేల రూపాయలు జరిమానా వేస్తామని,, మాట్లాడినట్టు చూశామని చెప్పినవారికి 200 బహుమానము గ్రామంలో డప్పు వేయించారని అన్నారు. ఈ చర్యలకు బాధ్యులపై జిల్లా కలెక్టర్, జిల్లా పోలీస్ సూపర్డెంట్ రెవెన్యూ అధికారులు స్పందించి రజకులపై గ్రామంలో కుల బహిష్కరణ నిర్మూలించాలని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

జాబు మేళాలో 115 మందికి ఉద్యోగాలు

విశాలాంధ్ర - ఉయ్యూరు : స్థానిక ఏజి అండ్ ఎస్ జి కళాశాలలో శనివారం నిర్వహించిన జాబు మేళాలో 115 మంది నిరుద్యోగులకు వివిధ కంపెనీల్లో ఉద్యోగాలు లభించినట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఏ ఎన్ శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేళాలో హెటిరో ల్యాబ్స్ లిమిటెడ్ ముత్తూట్ ఫైనాన్స్, కూరాకు టెక్నో ఫైనాన్స్ లిమిటెడ్, టెక్నో టాస్క్ బిజినెస్ సొల్యూషన్స్ లిమిటెడ్ కంపెనీలు పాల్గొనగా, 225 మంది అభ్యర్థులు హాజరయ్యారని అందులో 115 మంది ఉద్యోగాలకు ఎంపిక అయ్యారని చెప్పారు ఈ కార్యక్ర మంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి నరేష్, ప్రిన్సిపాల్ శివ నాథ్, కళాశాల ప్రత్యేక అధికారి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

దరిచేరని సాగర్ నీరు

అధికారులకు సాగునీటి సంఘాల ప్రతినిధుల ఫిర్యాదు

విశాలాంధ్ర - విస్సన్నపేట : ఎన్నెస్పీ ఎడమకాలువ ద్వారా రాష్ట్రానికి అందాల్సిన నీటిని అందించకపోవటంతో పంటలు ఎండు స్థితి కి చేరుతున్నాయని సాగునీటి సంఘాల ప్రతినిధులు ఎన్నెస్పీ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. మూడవజోన్ పరిధిలో సాగవుతున్న ఆరుతడి అవసరాలకు ఎంత నీరు చేరుతుందన్న విషయమై ఈనెల 13న రాష్ట్ర సరిహద్దుల్లోని నూతిపాడు (102.కి.మీ.) రెగ్యులేటర్ వద్ద సాగునీటిసంఘాల ప్రతినిధులు అధికారులతో కలసి పరిశీలన చేసిన విషయం విధితమే. ఈ సందర్భంగా సదరు రెగ్యు లేటర్ వద్ద మన రాష్ట్ర వాటాగా కనీసం 1500 క్యూసెక్కుల నీరు రావలసి ఉండగా, కేవలం సు మారు 200క్యూసెక్కులు మాత్రమే వస్తున్న విషయాన్ని గుర్తించారు. మూడవజోన్ పరిధిలోని తిరువూరు, మైలవరం, నూజివీడు, నందిగామ, గన్నవరం, దెందులూరు నియోజకవర్గాల్లో సుమా రు రెండు లక్షల ఎకరాలకు పైగా ఆరుతడి పం టలు సాగులో ఉన్నాయి. వీటికి తోడు పలు గ్రామా ల్లో వేసవి నీటిఎద్దడి తలెత్తకుండా తాగు నీటి చెరువులను నిం పాల్సి ఉంది. కేఆర్ ఎంబీ ఇచ్చిన సూచ నలు అమలుకు నోచుకోని విషయమై మరోమారు తెలంగాణా రాష్ట్రంలోని కప్పల బందం (72.కి.మీ.)రెగ్యులేటర్ నుంచి మన రాష్ట్రానికి వదులుతున్న నీటి పరిమాణాన్ని పరిశీలన చేయగా, కేవలం 400 క్యూసెక్కులు మాత్రమే విడుదల అవు తున్నట్లు గుర్తించారు. వెంటనే ఎన్నెస్పీ ఎడమ కాలువ తెలంగాణా రాష్ట్ర ఎస్ఈ జి.వాసంతిని కలసి ఫిర్యాదు చేశారు. రాష్ట్రంలో ఆరుతడి సాగు చేస్తున్న రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ఆంధ్రప్రదేశ్‌లో 2.32 ఎకరాల్లో రైతులు ఆరుతడి పంటలుగా సాగవుతున్న మిర్చి, పత్తి, మామిడి తదితర పంటలు పరిస్థితి ప్ర శ్నార్థకంగా మారిందని ఎన్నెస్పీ ఉన్నతాధి కారులకు తెలియజేయటంతోపాటు, మన రాష్ట్ర ప్రభుత్వం, ఎన్నెస్పీ ఆయకట్టు పరిధిలోని శాసనస భ్యుల దృష్టి కి తీసుకెళ్లినట్లు సాగునీటి వినియోగదారుల సంఘా ల రాష్ట్ర అధ్యక్షుడు ఆళ్ల వెంకట గోపాలకృష్ణ తెలి పారు. ఇప్పటి నుంచి కనీసం ఏప్రియల్ 15వ తేదీ వరకు నూతిపాడు రెగ్యులేటర్ వద్దకు రోజుకు 1500 క్యూసెక్కులు నీటిని విడుదల చేయాలని కోరి నట్లు ఆయన వివరించారు. కప్పలబంధం రెగ్యులే టర్ పరిశీలన, తెలంగాణా ఉన్నతాధికా రులను కలిసిన వారిలో ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు జిల్లాల డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్లు కొల్లి శ్రీనివా సరెడ్డి, కటారి కోటేశ్వరరావు, పామర్తి శ్రీనివాస రావు, దేవినేని సత్యనారాయణ, రావిల్ల బాలకృష్ణ, ఎన్నెస్పీ రాష్ట్ర ఏఈలు మహేష్, సునీత, తెలంగాణా రాష్ట్ర ఏఈలు శివకుమార్, శ్రీనివాసరెడ్డి ఉన్నారు.

పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఎంపీ బాలసౌరి

విశాలాంధ్ర - కృత్తివెన్ను : మండలంలోని పలు గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలను బం దరు ఎంపీ బాలసౌరి శనివారం ప్రారంభించారు. పెడన శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్, మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్ తో కలిసి ఎంపి మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎండపల్లి గ్రామంలో బంటుమిల్లి ప్రధాన పంటకాలపై రూ.75 లక్షల నిధులతో నిర్మించిన వంతెనను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచులు, కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్‌పై అవగాహన

విశాలాంధ్ర-కాకుమాను : స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నెల మూడవ శనివారం అమలులో భాగంగా మండల పరిధిలోని బీకే పాలెం గ్రామంలో శనివారం ఎంపీడీఓ యుగకీర్తి ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కోసం ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. పరిశుభ్రతను పాటించి ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని ఆమె గ్రామస్తులకు సూచించారు. ఈ సందర్భంగా ఇంకుడు గుంతల నిర్మాణ కార్యక్రమాన్ని పరిశీలించారు. స్వచ్ఛభారత్ కోఆర్డినేటర్ పి.ప్రసన్న, సర్పంచి మెరిగల శాంతకుమారి, ఈఓపీఆర్డీ సిహెచ్ రవిబాబు, ఏపీఓ కె.సింగారావు, ఏఈలు ఎ.రమేష్ బాబు, డి.మారుతీరావు, గ్రామస్తులు కాండ్రు శ్రీనివాసరావు, బాబురావు, ప్రజలు పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగులపై డీపీఓ ఆగ్రహం

విశాలాంధ్ర-తాడికొండ : సచివాలయ ఉద్యోగులపై డీపీఓ బీవీ సాయికుమార్ మండిపడ్డారు. పొన్నెకల్లు గ్రామంలో శనివారం స్వర్ణాంధ్ర... స్వచ్ఛ ఆంధ్ర... స్వచ్ఛ దివస్ కార్యక్రమం పంచాయతీ కార్యాలయ ఆవరణలో జరిగింది. సచివాలయ ఉద్యోగులు విధులకు ఆలస్యంగా రావడంతో డీపీఓ వారిపై మండిపడ్డారు. కనీసం సమావేశం ఉన్నప్పుడు కూడా సమయానికి రావడం తెలియదా, మరోసారి ఆలస్యంగా వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ర్యాలీలో సచివాలయ ఉద్యోగులు ముందు కనిపించాలని జిల్లా స్థాయి అధికారులు అంటే భయం లేకుండా పోయిందన్నారు. అనంతరం పొడి చెత్త, తడి చెత్త, ప్లాస్టిక్ వాడకం గురించి వివరించారు. వర్మి కంపోస్ట్ ఎరువు ప్యాకెట్లను మహిళలకు అందజేశారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. చెరువుకట్టపై మొక్కలు నాటారు. కార్యక్రమంలో డీఎల్‌పీఓ కె.శ్రీనివాసరావు, తహశీల్దార్ మెహర్ కుమార్, ఈఓఆర్డీ సాయి లీల, సూపరింటెండెంట్ అత్తిపట్ల చంద్రశేఖర్, ఆర్ఐ హనుమంతరావు, పంచాయతీ కార్యదర్శి షేక్ జానీ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: పర్యావరణ పరిరక్షణలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా సచివాలయం సిబ్బందితో పాటు కూటమి నేతలతో కలిసి ఆయన శనివారం శ్రీనివాసరావుతోటలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ ప్లాస్టిక్ మహమ్మారిని కట్టడి చేయటంలో విఫలమైతే మానవాళి భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని ఎవరికి వారుగా తగ్గించుకోవాలని సూచించారు. తొలుత రాఘవయ్య పార్కులోని వ్యర్థాలను తొలగించి పరిసర ప్రాంతాల్లో మొక్కలను నాటారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గేదెల నాగరంగమణి, మెహబూబ్ బాషా, షేక్ నాగుర్, అప్పిశెట్టి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఇంటర్ పరీక్షలు

విశాలాంధ్ర-గురజాల: పబ్లిక్ పరీక్షల నిర్వహణలో భాగంగా ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. మార్చి,1 నుండి 15 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు గురజాల ప్రభుత్వ జూనియర్ కళాశాల, జే ఆర్ ఆర్ నవోదయ కళాశాల లో జరిగాయి. మొదటి ఇంటర్ పరీక్షలు గురువారం ముగియగా, సెకండ్ ఇయర్ పరీక్షలు శనివారం ముగిశాయి.

సాంకేతికతను రైతుల వద్దకు తీసుకెళ్లాలి: చెరుకుమల్లి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : పరిశోధనల్లో అభివృద్ధి అయిన సాంకేతికతను వ్యవహారికంగా రైతుల వద్దకు తీసుకెళ్లాలని న్యూఢిల్లీలోని ఐకార్ - ఐఏఆర్ఐ(ఇండియన్ అగ్రికల్చర్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్) డైరెక్టర్, వైస్ చాన్స్‌లర్ డాక్టర్ చెరుకుమల్లి శ్రీనివాసరావు అన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్, ఫుడ్ టెక్నాలజీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇండస్ట్రీ రిలేషన్స్‌ల ఆధ్వర్యంలో 'అకడమియా ఇండస్ట్రీ ఫార్మర్ పార్టనర్‌షిప్స్ కాన్‌క్లేవ్'ను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజ్ఞాన్స్ వర్సిటీ-ఐఐఓపీఆర్ (ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయిల్ పామ్ రీసెర్చ్)ల మధ్య అవగాహన ఒప్పందానికి సంబంధించిన పత్రాలను వర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ పెదవేగిలోని ఐఐఓపీఆర్ డైరెక్టర్ డాక్టర్ కె.సురేష్‌కు అందజేశారు. ఈ కార్యక్రమానికి అనేక విద్యా సంస్థల ప్రతినిధులు, పరిశ్రమల ప్రముఖులు, వ్యవసాయ శాస్త్ర వేత్తలు, రైతులు హాజరయ్యారు. ముఖ్యఅతిథిగా చెరుకుమల్లి మాట్లాడుతూ పరిశ్రమల అవసరాలకు తగ్గ వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహించడం, అకడెమియా-ఇండస్ట్రీ- ఫార్మర్ మధ్య సహకారాన్ని బలపరచాలన్నారు. రైతు నేస్తం ఫౌండేషన్ చైర్మన్ యడ్లపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇలాంటి భాగస్వామ్య వేదిక రైతులకు నూతన మార్కెట్ అవకాశాలను కల్పించడంతో పాటు, అధునాతన వ్యవసాయ పద్ధతులపై అవగాహన పెంచే అవకాశం కల్పిస్తుందని అన్నారు. కార్యక్రమంలో సంగం సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ ఆలపాటి సత్యనారాయణ, హైదరాబాద్‌లోని ఐఐఎంఆర్ డైరెక్టర్ డాక్టర్ సీ.తారా సత్యవతి, రాజమండ్రిలోని సెంట్రల్ టొబాకో రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ డాక్టర్ మాగంటి శేషు మాధవ్, పెదవేగిలోని ఐఐఓపీఆర్ డైరెక్టర్ డాక్టర్ కె.సురేష్, విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు, వైస్ చాన్స్‌లర్, కల్నల్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్, ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు తదితరులు పాల్గొన్నారు.

నెహ్రూనగర్ రోడ్డు ఎక్స్‌టెన్షన్ ప్రతిపాదన విరమించుకోవాలి: బాధితులు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : నెహ్రూనగర్ రోడ్డు ఎక్స్‌టెన్షన్ ప్రతిపాదనను విరమించుకోవాలని నెహ్రూ నగర్ రోడ్డు ఎక్స్‌టెన్షన్ బాధితులు రావుల మణి, నాగేశ్వరరావు, చన్ను రవి, చన్ను శ్రీనివాస్ కుమార్, సురగాని శ్రీను, ఆళ్ల శ్రీను, అంబేద్కర్‌లు గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులును కోరారు. శనివారం కమిషనర్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ నెహ్రూనగర్‌లో మూడు రైల్వే గేట్లు ఉండటం వలన ట్రాఫిక్ సమస్య తలెత్తుతుందని, ఈ నేపథ్యంలో నగరపాలక సంస్థ తలపెట్టిన నెహ్రూనగర్ రోడ్డు ఎక్స్‌టెన్షన్‌ను విరమించుకోవాలని కోరారు. నెహ్రూ నగర్ రైల్వే గేటు అండర్ గ్రౌండ్ ఉంటే మాత్రం రోడ్డు ఎక్స్‌టెన్షన్ అవసరపడుతుందన్నారు. రోడ్డు ఎక్స్‌టెన్షన్ ప్రతి పాదన తప్పని సరి అయితే నెహ్రూనగర్ రైల్వే గేటు వద్ద రెండు ఖానాలు మూడు వంతెనలు లాగా ఏర్పాటు చేసి రోడ్డు ఎక్స్‌టెన్షన్ చెయ్యమని విన్న వించారు. ఎక్స్‌టెన్షన్‌లో పోయే షాపుల బాధితులందరికీ నష్టపరిహారంతో పాటు గుంటూరు మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లో వీరికి షాపులు కేటాయించాలని కోరారు. హిందూ భక్తులు పవిత్రంగా భావించే రామాలయం, హను మాన్ దేవాలయం జోలికి వెళ్లకుండా రోడ్డు ఎక్స్‌టెన్షన్ చేయాలని కమిషనర్‌కు విన్నవించినట్లు బాధితులు పేర్కొన్నారు.

పరిశుభ్రతపై బాధ్యత ఉండాలి : వేములకొండ

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ప్రజలలో పరిశుభ్రతపై బాధ్యత కలిగి ఉండాలని గుంటూరు జిల్లా బిసి విభాగం అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్ తెలిపారు. శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా వేములకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో తూర్పు నియోజకవర్గంలోని 55వ డివిజన్ పరిధిలో మున్సిపల్, సచివాలయ సిబ్బంది, విద్యార్థులు, టీడీపీ, జనసేన కూటమి నాయకులతో కలిసి మానవహారం నిర్వహించి స్వచ్ఛ ఆంధ్రకు అనుకూలంగా నినాదాలు చేస్తూ స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలు కూడా ఇంటి పరిధిలో, నివాసం ఉండే కాలనీల్లో చెత్తను పారేసే అలవాట్లను మార్చుకొని తడిచెత్త, పొడిచెత్తను వేరుచేసి నిర్దయించిన చెత్త బండ్లలోనే వేయాలన్నారు. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తద్వారా వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండొచ్చని తెలిపారు. 55వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు మేకపోతుల సోమశేఖర్, పాటిబండ్ల బలరామ్, దాసరి రావణ్ తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర..స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ

విశాలాంధ్ర-పొన్నూరు : పట్టణంలో శనివారం స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ కార్యక్రమాన్ని జనసేన నేత వడ్రాణం మార్కండేయ బాబు జెండా ఊపి ప్రారంభించారు. మున్సిపల్ కార్యాలయము నుండి ప్రారంభమైన ర్యాలీ గాంధీ బొమ్మ సెంటర్, అంబేద్కర్ సెంటర్ వరకు ప్రదర్శన జరిగింది. ప్లాస్టిక్ వాడకాన్ని ఆపుదాం-పర్యావరణాన్ని కాపాడదాం అంటూ ర్యాలీలో నినాదాలు చేశారు. ప్లాస్టిక్ రహిత పొన్నూరుకు సహకరించాలని కమిషనర్ రమేష్ బాబు కోరారు.

ముల్వా చినబాపిరెడ్డి ట్రస్టుకు వాలాగ్రో విరాళం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : వృద్ధాలయం పేరిట పెద్దలకు, నైపుణ్య శిక్షణ పేరిట నిరుద్యోగ యువతకు ముల్వా చినబాపిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ గొప్ప సహాయ సహకారాలు అందిస్తోందని వాలాగ్రో బయోసైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఫైనాన్షియల్ హెడ్ రామకృష్ణ ప్రశంసించారు. హైదరాబాదుకు చెందిన ఆ కంపెనీ సభ్యులు తుళ్లూరు మండలం పెదపరిమిలోని ముల్వా ట్రస్ట్ క్యాంపస్‌ను పరిశీలించి, తమ సీఎస్‌ఆర్ నిధుల నుంచి రూ.8.70 లక్షల చెక్కును ట్రస్టు సభ్యులైన వంగా సాంబిరెడ్డి, మున్నగి శ్రీనివాసరెడ్డిలకు అందజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ వృద్ధులకు సౌకర్యవంతమైన వసతి కల్పించేందుకు తమ కంపెనీ తరఫున ఆర్థిక సహకారం అందించినట్లు చెప్పారు. సభకు అధ్యక్షత వహించిన ట్రస్టు చైర్మన్ ఎమ్వీ రామిరెడ్డి మాట్లాడుతూ 28 సంవత్సరాలుగా విద్య, వైద్యం, మహిళా సాధికారత అంశాలపై కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇటీవల ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాల నిమిత్తం నిరుద్యోగ యువతకు ఉచితంగా శిక్షణనిస్తున్నట్లు చెప్పారు. వాలాగ్రో కంపెనీ హెచ్‌ఆర్ హెడ్ తుమ్మూరు రఘురామిరెడ్డి మాట్లాడుతూ ట్రస్టు సహకారంతో రైతులకు సేవలందించే ప్రణాళికలు రూపొందిస్తామని పేర్కొన్నారు. కంపెనీ ఉద్యోగులు నరేంద్ర, శ్యామ్, సురేంద్ర, ట్రస్టు సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

దేవస్థానాన్ని సందర్శించిన రజిని

విశాలాంధ్ర-మంగళగిరి : శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానమును ఆంధ్రప్రదేశ్ ఉపలోకాయుక్త రిజిస్ట్రార్ పి.రజిని దంపతులు శనివారం సందర్శించారు. ఎగువ, దిగువ సన్నిధిలను సందర్శించారు. ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ, సహాయ కమిషనర్ ఏ.రామకోటి రెడ్డి, తహశీల్దార్ దినేష్, రాఘవేంద్ర పాల్గొన్నారు.

ఘనంగా స్వర్ణాంధ్ర..స్వచ్ఛ ఆంధ్ర

విశాలాంధ్ర-దుగ్గిరాల : ఈమని గ్రామంలో 3వ శనివారం స్వర్ణాం ధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రోగ్రాం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా దుగ్గిరాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎ.శ్రీనివాస రావు ఈఓపిఆర్డి జవహర్లాల్ నెహ్రూ, ఈమని పంచాయతీ కార్యదర్శి ఎ.రామకు మార్, ప్రజా ప్రతినిధులు మండల పరిషత్ అధ్యక్షులు ఎంపీపీ షేక్ జబీన్, దుగ్గిరాల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అనిత, దుగ్గిరాల మండల జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీనివాసరావు, మండల వైస్ ప్రెసిడెంట్ ఈమని ఎంపీటీసీలు పసుపులేటి సాయి చైతన్య, గేర బుల్లి అమ్మాయి, వార్డు సభ్యులు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ కాబోతు దేవదాసు మరియు సర్పంచ్ సిద్దెం శ్రీవాణి ఉజ్వల హరిణి గారు పాల్గొన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా ప్రతిజ్ఞ, మొక్కలు నాటించడం సింగిల్ యూస్ ప్లాస్టిక్ పై ప్రజలకు అవగాహన, మురుగు కాలువలు పూడిక తీయించుట తడి చెత్త పొడి చెత్త వేరు చేయుట ఎస్ డబ్ల్యు పిసి షెడ్ నందు తయారైన వర్మి గురించి ప్రజలకు తెలియజేశారు. స్కూల్ పిల్లలతో ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు.

కోడింగ్ టెక్నాలజీపై అవగాహన

విశాలాంధ్ర-తాడేపల్లి: కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ ఆధ్వర్యంలో ప్రాంప్టో వెంచర్ క్లబ్ ద్వారా న్యూ సెమినార్ హాల్‌లో శనివారం కోడింగ్ టెక్నాలజీపైన ఒక రోజు కార్యశాలను విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యశాలకు ప్రముఖ కోడింగ్ నిపుణులు (యూట్యూబర్) సాయి శంకర కేశవానంద పండా (నాందేడ్, మహారాష్ట్ర) ముఖ్య అతిథిగా విద్యార్థులకు కోడింగ్ టెక్నాలజీ పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శంకర కేశవానంద పండా మాట్లాడుతూ కోడింగ్, ప్రోగ్రామింగ్, పైథాన్, జావా సి ప్లస్ ప్లస్, జావాస్క్రిప్ట్ వంటి పలు రకాల కోడింగ్ ల ప్రాముఖ్యత గురించి వివరించారు. ఆటోమేషన్, కెరీర్ అవకాశాలు, సృజనాత్మకత పెంపుదల, లాజికల్ థింకింగ్ గురించి వివరిస్తూ కోడింగ్ ప్రయోజనాలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, బ్లాక్‌చైన్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఒటి) వంటి తాజా సాంకేతికతలను నేర్చుకోవచ్చునని వివరించారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు గొప్ప అవకాశం కల్పించిం దని సాక్ డైరెక్టర్ సాయి విజయ్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమానికి నిర్వాహకులుగా అసిస్టెంట్ ప్రొఫెసర్ బి రాంబాబు సారథ్యం వహించారు. కార్యక్రమం నిర్వహించినందుకు వాలంటీర్లను వర్సిటీ వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్థసారథివర్మ, ప్రో వీసీలు డాక్టర్ ఏవీఎస్.ప్రసాద్, డాక్టర్ కె.రాజశేఖరరావు, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్, సాక్ డైరెక్టర్ సాయి విజయ్ తదితరులు అభినందించారు.

'డ్రగ్స్ వద్దు.. ప్రాణాలు ముద్దు'

విశాలాంధ్ర-నరసరావుపేట: పట్టణంలో డ్రగ్స్ వినియోగం, వ్యాపారం నివారించేందుకు డీఎస్పీ వెంకట్రావు 'డ్రగ్స్ వద్దు ప్రాణాలు ముద్దు' అనే ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. యువతలో డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే హానికర ప్రభావాలపై అవగాహన పెంపొందించడమే లక్ష్యం అన్నారు. డీఎస్పీ వెంకట్రావు మాట్లాడుతూ, డ్రగ్స్ వినియోగం వ్యక్తిగత ఆరోగ్యానికి, కుటుంబాలకు, సమాజానికి తీవ్ర నష్టం కలిగిస్తుందని, అందువల్ల ప్రతి ఒక్కరూ డ్రగ్స్ నుండి దూరంగా ఉండాలని సూచించారు. ఈ ప్రచారంలో విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు పాల్గొని, డ్రగ్స్ వ్యతిరేక ప్రచారాన్ని విస్తృతంగా చేయాలని ఆయన కోరారు.

ఆర్టీసీ గ్యారేజ్ ఆవరణలో స్వచ్ఛభారత్



విశాలాంధ్ర - వినుకొండ : స్వచ్ఛభారత్, స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛహి కార్యక్రమంలో భాగంగా శనివారం ఆర్టీసీ గ్యారేజ్ ఆవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆర్టీసీ అధికారులు, కార్మికులు చీపుర్లతో గ్యారేజీ ఆవరణ అంతా శుభ్రపరుస్తూ స్వచ్ఛహీ కార్యక్రమం నిర్వహించారు. ఇన్చార్జ్ డి.ఎం బి. కోటేశ్వర నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు ఎస్కే కాజా, ఇన్చార్జి ట్రాఫిక్ సూపర్వైజర్ మల్లేశ్వరి మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా ఆర్టిసి గ్యారేజీ, బస్టాండు పరిశుభ్రంగా ఉంచి అటు ప్రయాణికులకు, ఇటు ఆర్టీసీ కార్మికులకు సౌకర్యం కలిగించే విధంగా ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇన్చార్జి డి.ఎం బి. కోటేశ్వర నాయక్ మాట్లాడుతూ బస్టాండ్ ఆవరణ గ్యారేజ్ ఆవరణ ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండే విధంగా తగు చర్యలు చేపడుతున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సూపర్డెంట్ బి.మోహన్ రావు, ఎం.సుగ్రీవుడు, కండక్టర్లు, డ్రైవర్లు, సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు.

పశు వైద్యశాల ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - వినుకొండ : ప్రాంతీయ పశు వైద్యశాలను రాష్ట్ర పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ డాక్టర్ టి.దామోదర్ నాయుడు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కే కాంతారావు మరియు స్థానిక పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ బి సరోజా దేవి, మండల పశువైద్యాధికారి డాక్టర్ శివాజీ, పశు వైద్య సిబ్బందితో సమీక్షను నిర్వహించారు. ఈ సమీక్షలో ప్రస్తుతం జరుగుతున్న గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం, 2024 పశు గణాంకాల వివరములు, పశు బీమా ప్రగతి, మరియు బ్రూసెళ్ళ వ్యాధి నిరోధక టీకాలు మరియు పశు వ్యాధి నిర్ధారణ కేంద్రం రికార్డులు తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు కిట్స్ పంపిణి

విశాలాంధ్ర - వినుకొండ : పట్టణంలోని ఐదవ వార్డు విద్యానగర్ నందు గిరిజన బాలికల హాస్టల్లో పదో తరగతి విద్యార్థునీలకు ఎగ్జామ్ పేడ్, కీట్స్ మానవ సేవా సమితి ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో మానవ సేవా సమితి అధ్యక్షులు పీవీ సురేష్ బాబు, సెక్రెటరీ చామర్తి భవాని శంకర్, కౌన్సిలర్ పోలూరీ అంజలీ దేవి, భాగవతం రవికుమార్, శానిటర్ ఇన్స్పెక్టర్ ఇస్మాయిల్, ప్రిన్సిపాల్ సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సహకారంతోనే స్వచ్ఛ చిలకలూరిపేట: ప్రత్తిపాటి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: స్వచ్ఛ చిలకలూరిపేట కార్యక్రమాన్ని తమ బాధ్యతగా భావించాలని, ప్లాస్టిక్ వాడ కాన్ని తగ్గించాలని, తడి-పొడిచెత్తను వేరుచేసి పారిశుధ్య కార్మికులకు అందించాలని మాజీమంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. శనివారం పట్టణంలోని కళామందిర్ సెంటర్లో జరిగిన స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమలో భాగంగా ఆయన స్థానిక గాంధీ పార్క్ ఆవరణలో చెత్తను తొలగించడంతో పాటు, మార్కెట్లో తిరుగుతూ, వ్యర్థాలను రోడ్లపై వేయడంవల్ల కలిగే అనర్థాలను వ్యాపారులు, ప్రజలకు తెలియజేశారు. రాష్ట్రంలో ప్లాస్టిక్ వాడకాన్ని దశలవారీగా తగ్గించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఆ దిశగా పట్టణ మున్సిపల్, పోలీస్ అధికారులు కఠినంగా వ్యవహరించాలన్నారు. స్వయంగా జూట్ క్యారీ బ్యాగులను పంపిణీ చేసి, ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలను తెలియచేశారు. డ్వాక్రా, మెప్మా సిబ్బంది ప్రజలతో మాట్లాడి, స్వచ్ఛ చిలకలూరిపేట లక్ష్యాలను వారికి వివరించాలన్నారు, ప్రజలు సహకరిస్తే రాష్ట్రంలోనే చిలకలూరిపేట మున్సిపాలిటీ స్వచ్ఛాంధ్రలో అగ్రస్థానంలో నిలుస్తుందన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు సక్రమంగా పాటించి పోలీస్ వారికి సహకరించాలని ప్రత్తిపాటి సూచించారు.

ప్లాస్టిక్ వద్దు.. జూటు ముద్దు

విశాలాంధ్ర-నూజెండ్ల: పర్యావరణాన్ని కాపాడుకోవడంలో బాధ్యత కలిగిన ప్రతి పౌరుడు తన కర్తవ్యంగా భావించాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వరద సుబ్బారావు అన్నారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వరదా సుబ్బారావు పాల్గొని విద్యార్థులతో ర్యాలీ, మానవహారం నిర్వహించారు. భవిష్యత్తు తరాలకు చక్కటి పర్యావరణాన్ని అందించేందుకు కృషిచేద్దాం, పెరుగుతున్న కాలుష్య పర్యావరణంలో అసమతుల్యత, తరిగిపోతున్న పచ్చదనం భవిష్యత్తు తరాలకు ప్రమాదకరం అంటూ స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర నినాదాలు చేసి, ప్రతిజ్ఞ చేయించారు. సర్పంచ్ వీర్ల వెంకటస్వామి, మండల విద్యాశాఖ అధికారి నలబోలు రవిచంద్ర, ఏపీవో ఆంజనేయరాజు, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు వంటేరు శ్రీనివాసరావు స్వచ్ఛభారత్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ కంచర్ల సుబ్బరామయ్య, పంచాయతీ కార్యదర్శి లాలు, సచివాలయ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన ఇంటర్ పరీక్షలు

విశాలాంధ్ర-కారంపూడి: పట్టణంలోని బిషప్ భాగ్య జాన్ క్రిస్టియనా జూనియర్ కాలేజ్లో శనివారం ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని చీఫ్ సూపరింటెండెం ట్ వి.బాలు నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం లో 285 మంది విద్యార్థులకు గాను 97 శాతం మంది హాజరయ్యారని తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో 177 కి 99 శాతం మంది హాజరై.. పరీక్షలు రాశారని తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షలు సీ.సీ కెమెరాల నిఘా లో ప్రశాంతంగా మిగిసాయని తెలిపారు. డిపార్ట్మెంట్ ఆఫీసర్ పి. సుబ్బారెడ్డి, ప్రిన్సిపాల్ బినోమా , ఎంఈఓ రవికుమార్, ఎస్సై. వాసు, హెల్త్ డిపార్ట్మెంట్ రమ్య, మౌనిక సహకారంతో ఎటువంటి మాల్ ప్రాక్టీస్ జరగలేదని తెలిపారు.

పర్యావరణాన్ని పరిరక్షించాలి

విశాలాంధ్ర-దాచేపల్లి : పర్యావరణాన్ని పరిరక్షించుకుందామని తహశీల్దార్ కుటుంబ రావు, ఇన్చార్జి ఎంపీడీఓ పప్పుల రత్నం ప్రజలను కోరారు. స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం రెవెన్యూ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం పరిసర ప్రాంతాలను అధికారులు శ్రమదానంతో శుభ్రం చేశారు. తొలుత ప్రతిజ్ఞ చేసి ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఈఓపీఆర్డీ గుప్తా, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలలో స్వచ్ఛంధ్ర నిర్వహణ

విశాలాంధ్ర-బొల్లాపల్లి: స్వర్ణాం ధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని విను కొండ మండల నరాగాయ పాలెం గ్రామ పంచాయతీ పరిధిలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కందుల శ్రీరాములు, మండల స్థాయి అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. తొలుత గ్రామంలో పర్యటించి మురుగు కాల్వల పూడిక తీత, చెత్త కుప్పలని తొలగిం చడం, ముఖ్య ప్రదేశాలలో పిచ్చి మొక్కల తొలగింపు, తాగునీటి వనరుల శుభ్రతను పరిశీలన చేయడంతో బాటు సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధంపై గ్రామంలో విస్తృత అవగాహన కల్పించారు. అనంతరం ర్యాలీ నిర్వహించి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వద్ద స్వచ్ఛంధ్ర ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో విద్యార్థులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండలంలో ఆరేపల్లి గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రొంపిచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. "జాతీయ ఆయోడిన్ లోపాల రుగ్మతల నిర్మూలన" కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించామని వైద్యాధికారి డాక్టర్ జగన్ నరసింప రెడ్డి అన్నారు. ఆ పాఠశాలలో 90 మంది విద్యార్థులకు జలుబు, దగ్గు, జ్వరం వంటి సాధారణ జబ్బులకు వైద్య పరీక్షల నిర్వహించారు. ఆర్ విఎస్ ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ రాజరాజేశ్వరీ, ఉపాధ్యాయులు, ఎఎన్ఎంలు, ఆశాకార్యర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పాడి పరిశ్రమ అభివృద్ధితో రైతులకు మేలు

విశాలాంధ్ర-వినుకొండ రూరల్ : పాడి పరిశ్రమ అభివృద్ధితో రైతులకు మేలు చేకూరుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ డాక్టర్ టి.దామోదర్ నాయుడు అన్నారు. వినుకొండ ప్రాంతీయ పశు వైద్యశాలను శనివారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కే కాంతారావు, స్థానిక పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ బి సరోజా దేవి, మండల పశు వైద్యాధికారి డాక్టర్ శివాజీ , పశు వైద్య సిబ్బందితో సమీక్షను నిర్వహిం చారు. ఈ సమీక్షలో ప్రస్తుతం జరుగుతున్న గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం, 2024 పశు గణాంకాల వివరములు, పశు బీమా ప్రగతి, మరియు బ్రూసెళ్ళ వ్యాధి నిరోధక టీకాలు మరియు పశు వ్యాధి నిర్ధారణ కేంద్రం రికార్డులు తనిఖీ చేశారు. పశు సంవర్ధక శాఖకు సంబంధించిన ప్రభుత్వ కార్యక్రమాలన్నింటినీ రైతు లకు సక్రమంగా అందజేసి పాడి పారిశ్రామికాభివృద్ధికి తోడ్పడాలని మరియు పాడి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా తోడ్పాటును అందించాలని దిశ నిర్దేశం చేశారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో జీవీ

విశాలాంధ్ర - వినుకొండ : పట్టణంలోని మర్కస్ మసీదులో జరిగిన ఇఫ్తార్ విందులో ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులతో మాట్లాడుతూ రంజాన్ పండుగ ప్రాముఖ్యతను వివరించారు. ఈ పవిత్ర మాసంలో ముస్లిం సోదరులు అందరూ ఆనందంగా జరుపుకోవాలని స్తోమత లేని పేదలకు సహాయం చేసి సంతోషంగా పండుగ జరుపుకునే విధంగా సాయపడాలని ఆ దైవ ప్రవక్త బోధించిన విషయాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జి జానీ, సిహెచ్. షమీం ఖాన్, సంద్రపాటి సైదా, అయుబ్ ఖాన్, పీవీ సురేష్, సౌదాగర్ జానీ బాష తో పాటు స్థానిక ముస్లిం నాయకులు, మత పెద్దలు మరియు టిడిపి నాయకులు ముస్లిం సోదర, సోదరీమణులు పాల్గొన్నారు.

ఏరియా హాస్పిటల్లో స్వచ్ఛభారత్

విశాలాంధ్ర-నరసరావుపేట: ఏరియా హాస్పిటల్ స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో ఆ హాస్పిటల్ హెచ్డీఎస్ కమిటీ చైర్మన్ లక్కిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, మెడికల్ సూపరింటెంట్ రంగారావు, సి ఎస్ ఆర్ ఎమ్ ఓ ఏడుకొండలు డాక్టర్ దయానిధి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పచ్చని మొక్కలు నాటారు. పరిసరాలు శుభ్రం చేశారు. చెత్త చదరంగం ఎక్కడపడితే అక్కడ వేయకుండా డస్ట్ బిన్ ఉపయోగించటం పై పేషంట్లను అవాగాహన కల్పించారు.

అయోడిన్ లోపం అధిగమిద్దాం

విశాలాంధ్ర - రెంటచింతల : శరీరం ఆరోగ్యంగా ఉంటూ పని చేయాలంటే పోషకాలు చాలా కీలకమని, పోషకాల సమతుల్యం లేకుంటే పలు అనారోగ్యాలు వెంటాడుతాయని స్థానిక ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రం వైద్యులు ప్రదీప్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం రెంటచింతల లోని ఆంజనేయ మాన్యంలో గల ఎంపీపీ ప్రభుత్వ పాఠశా లలో అయోడిన్ సర్వేలో భాగంగా పాఠశాల విద్యార్థుల కు పరీక్షలు నిర్వహించారు. అయోడిన్ లోపంతో బాధపడే 9 మంది విద్యార్థులను గుర్తించి వారి శాంపిల్స్ జిల్లా ల్యాబ్ కు పంపనట్లు వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయోడిన్ లోపంతో ఉత్పన్నమయ్యే దుష్పరిణామాలను వివరించారు. కోటేశ్వ రావు, మౌనిక, మేరీ ప్రశాంతి, మార్తమ్మ, సౌభాగ్యవతి, మహేష్ బాబు, ఖాసిం షా తదితర ఆసుపత్రి సిబ్బందితో పాటు పలువురు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ఉద్యోగులు విధులు బహిష్కరణకు సిద్ధం



విశాలాంధ్ర - వినుకొండ : డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులు, వారి ప్రధాన సమస్యల పరిష్కారాన్ని కొరతూ ఈనెల 17,24, రెండు సోమవారాలు రాష్ట్రం మొత్తం విధులు (వైద్య సేవలు) బహిష్కరిస్తున్నామని ఏపీ వైద్య సేవ ఎంప్లాయిస్ జేఏసీ యూనియన్ నాయకులు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ విఎస్ పథకాన్ని భీమా పరిధిలోకి తీసుకెళ్ళేందుకు రంగం సిద్ధం చేస్తుంది. ఆప్కాస్ రద్దు దిశగా ఇప్పటికే అడుగులేసిన ప్రభుత్వం ఏప్రిల్ నుంచి భీమా సేవలు కొనసాగుతాయని తెలిపారు. ఇప్పటికైనా సమస్యలు నెరవేరని పక్షాన కఠిన తరమైన భవిష్యత్తు పోరాటానికి సిద్ధమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మాచర్ల బుజ్జి, కాకాని అప్పారావు, జిల్లా నాయకులు సింగంశెట్టి వెంకటేశ్వర్లు, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ అరాచకం సృష్టిస్తే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు: దేగల

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఏపీలో అరాచక వాదులకు తావులేదని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అరాచకం సృష్టిస్తే కూటమి ప్రభుత్వం చూస్తూ ఉరుకోదని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దేగల ప్రభాకర్ హెచ్చరించారు. ప్రజలే జగన్ రెడ్డికి ప్రతిపక్ష హోదా ఇవ్వకుండా ఒక మూలన కూర్చోబెడితే, ప్రతిపక్ష హోదా కావాలని ఎలా అడుగుతారని ప్రశ్నించారు. శనివారం అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దేగల ప్రభాకర్ మాట్లాడారు. వైసీపీకి రాజకీయ పార్టీగా కొనసాగే నైతికహక్కు లేదన్నారు. జగన్ రెడ్డికి ఉన్న ధన దాహం తో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచేశాడని మండిప డ్డారు. గత వైసీపీ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను భ్రష్టు పట్టిం చిందని, దానిని కూటమి ప్రభుత్వం గాడిలో పెడు తుందని తెలిపారు. మరో ఆరు నెలల్లో అభివృద్ధి ఊపం దుకుంటుందని స్పష్టం చేశారు.

నర్సరీ రైతులకు త్వరలో నష్ట పరిహారం

విశాలాంధ్ర - రెంటచింతల : రెంటచింతల సమీపంలోని 167 ఏడి జాతీయ రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయిన నర్సరీ రైతులు నష్టపరిహారం కోరుతూ కలెక్టర్ అరుణ్ బాబుకు ఇటీవల వినతి పత్రం అందజేశారు. ఈ నేపథ్యంలో సర్వే నిమిత్తం గురజాల ఆర్డీవో మురళీకృష్ణ శనివారం రెంటచింతలకు వచ్చి, నర్సరీ రైతులతో కలిసి క్షేత్ర సందర్శన చేశారు. వినతి పత్రం అందించిన రైతులు నరమాల రామకృష్ణ, అల్లం జోసఫ్ రెడ్డిల నర్సరీ క్షేత్ర భూములను ఆయన పరిశీలించి ఏ మేరకు భూములు కోల్పోయింది సర్వే అధికారుల ద్వారా వివరాలు తెలుసుకున్న ఆయన త్వరలో ప్రభుత్వానికి నివేదిక అందిస్తామన్నారు. తహసీల్దార్ అర్జున నాయక్, ఉద్యాన అధికారి మోహన్, ఆర్ఐ పల్లా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని అమలు చేయాలి

కోట మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : రాష్ట్రంలోని నిరుపేదలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీను తక్షణమే అమలు జరపాలని సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి డిమాండ్ చేశారు. సీపీఐ ఆధ్వర్యంలో 55వ డివిజన్ బొంగరాల బీడు ప్రాంతంలో పట్టణాల్లో రెండు సెంట్లు, పల్లెల్లో మూడు సెంట్లు స్థలంలో నిర్మాణానికి రూ.5 లక్షలు అర్హులైన పేదలకు ఇవ్వాలని వ్యక్తిగత అర్జీలు పేదలతో పూర్తి చేశారు. అనంతరం మాల్యాద్రి మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్‌మోహన్ రెడ్డి 32 లక్షల మందికి పట్టణాలలో సెంటు, ఇంటి నిర్మాణానికి రూ.1.80 లక్షలు ఇస్తామని చెప్పిన సమయంలోనే సీపీఐగా పట్టణాల్లో రెండు సెంట్లు, పల్లెల్లో మూడు సెంట్లు ఇచ్చి సౌకర్యవంతమైన ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వివిధ రకాల ఆందోళనలు నిర్వహించారన్నారు. కానీ గత ప్రభుత్వం పెడచెవిన పెట్టిన కారణంగా ఎన్నికల వాగ్దానంలో భాగంగా చంద్రబాబు పట్టణంలో రెండు సెంట్లు, పల్లెలలో మూడు సెంట్లు, ఇంటి నిర్మాణానికి రూ.4 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇసుక, ఇటుక, ఇనుము, కంకర ధరలు పెరిగిన కారణంగా ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని సీపీఐ డిమాండ్ చేస్తుందన్నారు. గుంటూరు నగరంలోని అన్ని డివిజన్‌లలో అప్లికేషన్లు పూర్తి చేసి ఈ నెల 18 నుంచి అన్ని సచివాలయాల్లో సమర్పించే కార్యక్రమంలో భాగంగా 55వ డివిజన్‌లో అర్జీలు రాసే కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు. రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ రాష్ట్రంలో సదస్సులు నిర్వహిస్తామని సమస్యలు పరిష్కరిద్దామని చెప్పడం సంతోషదాయకమని అన్నారు. అయితే గత 14, 15 సంవత్సరాలుగా నివాసాలు ఏర్పాటు చేసుకుని ఉంటున్న ఇళ్ళకు పట్టాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు నూతలపాటి వెంకటేశ్వరరావు, 48వ డివిజన్ కార్యదర్శి విరిగనేని వెంకటేశ్వర్లు, దూపాటి వెంకటరత్నం, మస్తాన్, లేవీ, లక్ష్మి కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధిస్తూ తీర్మానం

విశాలాంధ్ర-కారంపూడి : మండలంలో ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛ్ ఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎస్ డబ్ల్యు పిసి షెడ్డు వద్ద గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామ సభకు సర్పంచ్ బాణావత్ సరస్వతి బాయ్ అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా పల్నాడు జిల్లా నీటి యాజమాన్య ప్రాజెక్ట్ డైరెక్టర్ ఈ ఊరి బూసిరెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి గంటా శ్రీనివాసరెడ్డి, ఈవో పి ఆర్ అండ్ ఆర్ డి కసిన్యా నాయక్, గ్రామ పెద్దలు బాలు నాయక్, కటికల బాలకృష్ణ, తదితరులు పాల్గొని గ్రామంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ని నిషేధిస్తూ తీర్మానం చేశారు. స్థానిక బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. , ఈ ర్యాలీలో హెచ్ఎం, ఎంఈఓ రవికుమార్, మండల ప్రత్యేక అధికారి బూసిరెడ్డి, ఎంపీడీవో, ఈవోపీఆర్ అండ్ ఆర్డి, ఏపీవో కోటిరెడ్డి, సిహెచ్ఓ మల్లయ్య, లాలా నాయక్, ఉపాధ్యాయులు సువర్ణ రాజు తదితరులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని స్థానిక బస్టాండ్ సెంటర్లో మానవహారం నిర్వహించి, స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయడం జరిగింది. అనంతరం మండల ప్రత్యేక అధికారి స్థానిక ప్రాథమిక పాఠశాలలోనూ, అంగన్వాడీ కేంద్రంలో, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, బాలింతలకు పౌష్టికాహారాన్ని పెంచడం, కూరగాయల మార్కెట్ సెంటర్ లో, స్థానిక వీర్ల దేవాలయ ప్రాంగణంలో స్వచ్ఛతా కార్యక్రమాలను చేపట్టారు.

స్టీల్ ట్రేలు బహూకరణ

విశాలాంధ్ర-పెదకాకాని : పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానమునకు మాచర్లకు చెందిన మాదాసు చిన్న సాంబశివరావు, సుబ్బలక్ష్మీ దంపతులు వారి పెద్ద కుమారుడు శివక్రిష్ణ ధర్మపత్ని దేవిక, చిన్నకుమారుడు ప్రేమ్‌శంకర్, మనవళ్ళు అక్షయ్, వేదాంశ్ కుటుంబ సభ్యులతో కలిసి దేవస్థాన ప్రసాద పోటులో లడ్డు ప్రసాదముల తయారీ అనంతరము నిల్వ చేయుటకు రూ.2.25 లక్షల విలువ కలిగిన 30 స్టీల్ ట్రేలను శనివారం ఆలయ ఉపకమిషనరు గోగినేని లీలా కుమార్‌కు కార్యాలయంలో అందజేశారు. దాతలకు శ్రీ స్వామి వారి శేష వస్త్రముతో సత్కరించి, లడ్డు ప్రసాదము, చిత్రపటము అందజేసినట్లు ఆలయ ఉపకమిషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు. ఆలయ అభివృద్ధికి, నిత్య అన్నప్రసాదమునకు, గోశాల నిర్వహణకు దాతలు సహకారాలు అందించాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు.

స్వచ్ఛతపై ప్రజల్లో మార్పు రావాలి

విశాలాంధ్ర-మంగళగిరి : పారిశుద్ధ్యం, పరిసరాల పరిశుభ్రత పట్ల ప్రజల్లో మార్పు రావాల్సిన అవసరం ఉందని, ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు మంగళగిరి నియోజకవర్గంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా మంగళగిరి ఎయిమ్స్ సమీపంలోని ఎకో పార్క్‌లో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. పార్క్‌లో చెత్తను శుభ్రంచేసి స్వయంగా చెత్తకుండీలో వేశారు. ఎకో పార్క్‌లో వాకింగ్ చేసే మంగళగిరివాసులకు సొంత నిధులు రూ.5 లక్షలు వెచ్చించి ఉచిత ప్రవేశం కల్పించిన మంత్రి నారా లోకేష్‌ను నేచర్ వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు.

పది విద్యార్థులకు కిట్స్ పంపిణీ

విశాలాంధ్ర-తాడేపల్లి : బ్రహ్మానందపురంలోని కెసీ డబ్ల్యూ.ఈ.ఈ.ఎస్. హైస్కూల్‌లో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాస్తున్న విద్యార్థినీ విద్యార్థులకు జామెంట్రీ బాక్సులు, పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. అలాగే స్టడీ అవర్స్ సందర్భంగా ఒక నెల భోజనం ఏర్పాటు చేస్తున్నట్లు అలాగే నెల రోజులపాటు స్నాక్స్ అందించడం జరుగుతుంది అని తెలిపారు.

ప్రజల హృదయాల్లో ఎర్రజెండా నేత సువార్తమ్మ

విశాలాంధ్ర-తెనాలి : కమ్యూనిస్టు పార్టీ క్రియాశీలక కార్యకర్తగా మహిళా సంఘాలు, బాల సంఘాలు గ్రామ గ్రామాన ఏర్పాటు చేసి పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేసిన వేము సువార్తమ్మ ప్రజల హృదయాలలో స్థిరస్థాయిగా నిలిచిపోతారని వక్తలు శ్రద్ధాంజలి ఘటించారు. తెనాలి ఐతానగర్‌లోని సువార్తమ్మ గృహం వద్ద ఏర్పాటు చేసిన శనివారం సంస్మరణ సభ జరిగింది. సభకు సీనియర్ సిపిఐ నాయకుడు, ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి గుంటూరు జిల్లా అధ్యక్షుడు బొల్లిముంత కృష్ణ అధ్యక్షత వహించారు. సభా ప్రారంభంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెనాలి నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి చెరుకుమల్లి సింగారావు మాట్లాడుతూ, కమ్యూనిస్టుల త్యాగాలు వెలకట్టలేనివని, రామసుబ్బయ్య, సువార్తమ్మ స్మారకం ఐతానగర్‌లో ఒక స్థూపం ఏర్పాటు చేస్తామని అన్నారు. తెనాలి ఏరియా దావులూరులో సువార్తమ్మ, రామసుబ్బయ్యలు పార్టీ కార్యక్రమాలను అలనాడు విస్తృతంగా నిర్వహించేవారని, నేటికి ఆ గ్రామ పెద్దలు చెబుతుంటారని అన్నారు. నాటి నుండి మృతి చెందే వరకు పార్టీ సిద్ధాంతాలను వల్లెవేసుకుంటూ వున్నారని అన్నారు. అలనాటి ప్రజానాట్య మండలిలో చేరి ఆమె బుర్రకథ, నాటికలు, విప్లవ గీతాలలో శిక్షణ ఇచ్చేవారని, నాజరు బుర్రకథ దళంలో ఒక దళంలో వంతగా కూడా పనిచేసినట్లు గుర్తులున్నాయని అన్నారు. ఆమె భౌతికంగా ఇక్కడ లేకపోయిన ఆమె ధీరత్వం, చైతన్యం నేటి సంఘాలకు మార్గదర్శకమని ఆమె బాటలో నేటి నాయకులు పయనించాలని చెప్పారు. సభాధ్యక్షుడు బొల్లిముంత కృష్ణ మాట్లాడుతూ, అలనాడు పల్లెలే కమ్యూనిస్టులకు కంచుకోటలుగా వుండేవని, సమస్త దోపిడి నుండి వారిని రక్షించేది కమ్యూనిస్టులేనని నమ్మి దోపిడి వర్గంపై పోరాటం చేసే క్రమంలో కామ్రేడ్ వేము రామసుబ్బయ్య, కాబోతు రామస్వామి ముందుండి నడిపించేవారని చెప్పారు. సువార్తమ్మ ప్రజానాట్యమండలి, బాల సంఘాలు, మహిళా సంఘాల ద్వారా పార్టీలో క్రియాశీలకంగా పనిచేశారన్నారు. ఈసభలో రచయిత్రి, ప్రముఖ విద్యావేత్త స్వరూపరాణి, సిపియం నాయకులు బాబూ ప్రసాద్, రైతుసంఘం నాయకుడు బొల్లిముంత సాంబశివరావు, వ్యవసాయ సంఘ కార్మికనాయకుడు కాబోతు ఈశ్వరరావు, పరుచూరి వెంకటేశ్వరరావు, సమాజ సేవకురాలు, గుంటూరు న్యాయవాది వి.యం.లీలాకుమారి, బేతాళ ప్రసాద్, డా॥ పిల్లి వాసు, కనపర్తి బెనహర్ ప్రసంగించారు. సభలో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి గుంటూరు జిల్లా ప్రధానకార్యదర్శి ఆరేటి రామారావు, దేవరకొండ శ్రీను, నీలాంబరంలు విప్లవ గేయాలు సువార్తమ్మ మీద పాటలు గానం చేశారు. కార్యక్రమంలో గుంటి సురేష్, బేతాళ కృష్ణమోహన్, మేకతోటి ప్రభాకర్, కుటుంబ సభ్యులు వేము సమత, రాహుల్, జ్యోతి, లెనిన తదితరులు పాల్గొన్నారు.

కాసును పరామర్శించిన గోపిరెడ్డి

విశాలాంధ్ర-నరసరావుపేట: గత రెండు రోజులు క్రితం తలకు గాయమై నరసరావుపేట ప్రకాష్ నగర్ లోని స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న కాసు మహేష్ రెడ్డిని నరసరావుపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ శ్రీ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయనతో కాసేపు ముచ్చటించి ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయనతో పాటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ తన్నీరు శ్రీనివాసరావు, జడ్పిటిసి సభ్యులు పదముత్తం చిట్టిబాబు, ,రొంపిచర్ల మాజీ మార్కెట్ చైర్మన్ పచ్చవరవి, బీరం భాస్కర్ రెడ్డి,పోనుగోటి వెంకటరావు, శివారెడ్డి ,బుచ్చిపాపన పాలెం సుబ్బారెడ్డి గారు తదితరులు కాసు మహేష్ రెడ్డి ని పరామర్శించిన వారిలో ఉన్నారు

పాస్‌పోర్ట్ పోయినది

గుంటూరు సిటి, కొత్తపేట, కళ్యాణివారి వీధి, శ్రీ సత్యసాయి అపార్ట్‌మెంట్స్, ఫ్లాట్ నెం.102ఎ రు కాపురస్తులు కొనగండ్ల రామ సుబ్బారావు గారి కుమారుడు కొనగండ్ల వెంకట లక్ష్మీ నారాయణ (సెల్: 9042129946) అను నేను తెలియజేయునది- నా పేరిట గల పాస్‌పోర్ట్ నెం. P1884342 ఒరిజినల్‌ను ది.05-03-2025న ఉదయం 11 గంటల సమయంలో నా ఇంటి వద్ద నుండి నాజ్‌సెంటర్‌కు జిరాక్సు నిమిత్తం వెళ్లుచుండగా పోగొట్టుకున్నాను. ఎవరికైనా నా పాస్‌పోర్ట్ దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

CHANGE OF NAME

I, MOHAMMED NISHAT FATHIMA (Old Name), W/o. Mohammed Naseer, Resident of Door No.18-6-34, 1st Lane, Ahmed Nagar, Lalapet, Guntur, Guntur District - 522003, Andhra Pradesh. I have changed my name as NISHAT FATHIMA (New Name) W/o. Mohammed Naseer. Hereafter my name is known as NISHAT FATHIMA (New Name) W/o. Mohammed Naseer.

LOSS OF PASSPORT

I, KONAGANDLA VENKATA LAKSHMI NARAYANA S/o. Konagandla Rama Subbarao, R/o. Flat No:102A, Sri Satyasai Apartments, Kalyanivari Street, Kothapet, Guntur, Guntur District, AP. I lost my original Passport No: P1884342, while I was traveling from my house to Naz Center for Xerox at on 15-03-2025 at 11 AM. If anybody finds it, please inform me throught cont: 9042129946.

దస్తావేజులు పోయినవి

పల్నాడు జిల్లా, చిలకలూరిపేట పట్టణం, డోర్ నంబర్: 36-132కు చెందిన బేతంచర్ల రమాదేవి w/o సంజీవకుమార్ కు చెందిన ఇంటి తాలుకు లింకు డాక్యుమెంట్లు డాక్యుమెంట్లు పోయినవి. చిలకలూరిపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్టర్ కాబడిన డాక్యుమెంటు నంబర్ 243/2003 దస్తావేజులను తీసుకొని నరసరావుపేట సెంటర్‌కు వస్తున్న సమయంలో దస్తావేజులు పోయినవి. .దొరికిన వారు ఈ క్రింది ఫోన్ నెంబరుకు తెలియపరచగలరు. సెల్ నంబర్: 900061914

బహిరంగ ప్రకటన

నా క్లయింటు గుంటూరు సిటి, ఆదిత్యనగర్ 3వ లైను, డోరు నెం.7-6-846/175/490రు కాపురస్తులు వేశాల రామస్వామి గారి కుమారుడు వేశాల వేణుబాబు (సెల్: 97059 47145) గారి సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియజేయునది.

నా క్లయింటు పేరిట గుంటూరు సిటి, రెడ్డిపాలెం, అంజనేయకాలనీ, చేనేత నగర్ కాలనీ ఏరియా పూర్వపు డి.నెం.350/ఎ, 350/బి, ఫ్లాటు నెం.18, చ.గ.150 లు స్థలము అందలి డోరు నెం.3-125/18, అసెస్మెంట్ నెం.145504 గా గల ఆర్‌సిసి డాబా యిల్లు కలదు. సదరాస్తి నా క్లయింటు పేరిటకు ది.20-07-2015న షేక్ శ్రీనివాస్ (తండ్రి: షేక్ చిన్న ఇబ్రహీం) గారి నుండి విక్రయ దస్తావేజు నెం.7313/2015 గా గుంటూరు జిల్లా రిజిస్ట్రారు వారి కార్యాలయంలో రిజిష్టరు కాబడినది. కాగా, సదరు దస్తావేజునకు లింకు దస్తావేజులలో ఒకటైనటువంటి ద.నెం.401/1983 (గుంటూరు ఎస్ఆర్ఓ) ఒరిజినల్‌ను ది.26-02-2025న నా క్లయింటు తన ఇంటి వద్ద నుండి అరండల్‌పేట ఏరియాకు జిరాక్సు నిమిత్తం టూవీలర్‌పై వస్తుండగా మార్గమధ్యలో ఎక్కడో పోగొట్టుకున్నారు.

సదరు లింకు దస్తావేజు నెం. 401/1983 ఒరిజినల్ ఎవరికైనా దొరికిన యెడల నాకు గానీ, నా క్లయింటుకు గానీ తెలియజేయగలరు. అలాగే సదరాస్తి విషయమై ఎవరికైనా ఎటువంటి అభ్యంతరాలు, ఆక్షేపణలు ఉన్న యెడల ఈ ప్రకటన ప్రచురితమైన తేది నుండి 10 రోజులలోగా తెలియజేయగలరు.

సయ్యద్ ఆసిఫ్ అలీ, అడ్వకేట్/నోటరీ, లాలాపేట, గుంటూరు, సెల్: 9394155522.

ప్రాంగణాన్ని శుభ్రం చేసిన కలెక్టర్

విశాలాంధ్ర-నరసరావుపేట: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మూడో శనివారం నరసరావుపేట లోని కలెక్టరేట్ ప్రాంగణాన్ని కలెక్టర్ పి.అరుణ్ బాబు, జాయింట్ కలెక్టర్ సూరజ్, జిల్లా రెవెన్యూ అధికారి మురళి, సిబ్బంది శుభ్రం చేశారు. పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రతిరోజు కొంత సమయం కేటాయిస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. తెలుగు తల్లి విగ్రహం దగ్గర స్వచ్ఛఆంధ్ర - స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞ నిర్వహించారు.

రేపటి నుంచి పది పరీక్షలు

విశాలాంధ్ర - దాచేపల్లి : పదో తరగతి విద్యార్థులకు ఈ నెల 17 నుంచి 31 వరకు పరీక్షలు జరుగనున్నాయి. దాచేపల్లి నగర పంచాయితీ సహా మిగతా గ్రామీణ మండలంలో 19 ప్రభుత్వ, ప్రైవేట్ ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. వాటిలో 863 మంది విద్యార్థులు పదో తరగతి చదువుతున్నారు. వీరందరి కోసం ఐదు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. వాటిలో దాచేపల్లి స్కాలర్స్, ఆక్స్ ఫర్డ్, ఆదర్శ పాఠశాలలో ఒక్కో పరీక్ష కేంద్రం, దాచేపల్లి ఉన్నత పాఠశాలలో రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు.

శివాలయాన్ని సందర్శించిన న్యాయమూర్తి

విశాలాంధ్ర-పెదకాకాని : ఆంధ్రప్రదేశ్ ఉపలోకాయుక్త న్యాయమూర్తి పి.రజని దంపతులు శనివారం పెదకాకాని దేవస్థానానికి విచ్చేశారు. ఆలయ ఉపకమిషనరు గోగినేని లీలాకుమార్ ఆలయ అర్చకస్వాములు, వేదపండితుల వేద మంత్రోచ్ఛారణల నడుమ మేళతాళాలతో సాదర స్వాగతం పలికారు. ఆలయ ప్రదక్షణ అనంతరము శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్లకు ప్రత్యేక అభిషేకము, కుంకుమ పూజలలో దంపతులు పాల్గొన్నారు. ఆలయ అర్చకస్వాములు, వేదపండితుల వేద ఆశీర్వచనము అనంతరము న్యాయమూర్తి పి.రజని దంపతులకు శ్రీస్వామి వారి శేషవస్త్రముతో సత్కరించి శ్రీ స్వామి వారి చిత్రపటం, ప్రసాదములను ఆలయ ఉపకమిషనరు గోగినేని లీలాకుమార్ అందజేశారు.

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టాలి: జీవీ

విశాలాంధ్ర-వినుకొండ : రాష్ట్రంలో ప్రతిఒక్కరు పరిసరాల పరిశుభ్రతను బాధ్యతగా తీసుకోవాలని, 120 మైక్రాన్ల కంటే పలచని సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధాన్ని అమలు చేయాలని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు విజ్ఞప్తి చేశారు. భారతదేశ చరిత్రలోనే చెత్తమీద పన్ను వేసిన చెత్త ప్రభుత్వం, చెత్త ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలిచిపోయిన జగన్ 123 మున్సిపాల్టీల్లో 85 లక్షల టన్నుల చెత్తను వదిలేసి పోయారని ధ్వజమెత్తారు. ఈ అక్టోబర్-2 నాటికి ఆ చెత్త మొత్తాన్ని శుభ్రం చేయడం, వ్యర్థాల నుంచి సంపదసృష్టించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారన్నారు. పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రతల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. శనివారం ఈ మేరకు వినుకొండ పట్టణంలోని 27వ వార్డు హనుమాన్ నగర్ ప్రాథమిక పాఠశాల వద్ద శనివారం నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ వినుకొండ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ పాల్గొన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి పరిసరాలను శుభ్రం చేశారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రతల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా చీఫ్‌విప్ జీవీ మాట్లాడుతూ. చెత్తకుప్పలు పేరుకుంటే అపరిశుభ్రత, బాక్టీరియా పెరిగి ప్రజల ఆరోగ్యం పాడవుతుందన్నారు. అధికారులతో పాటు ప్రజలు కూడా భాగస్వామ్యమైతేనే స్వచ్ఛతా కార్యక్రమాలు విజయవంతమవుతాయని గుర్తించాలని కోరారు. ఇదే సందర్భంగా చెత్త పన్ను తీసి వేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్, కౌన్సిలర్లు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత సమాజమే మానవహితం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్లాస్టిక్ రహిత సమాజమే మానవహిత మని పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి అన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కీర్తన ట్రస్ట్ ఆధ్వర్యంలో తయారు చేసిన ప్లాస్టిక్ రహిత క్లాత్ బ్యాగులను డిప్యూటీ మేయర్ షేక్.సజీల, గుంటూరు నగర పాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు, కీర్తన ట్రస్ట్ చైర్మన్ మేరిగ విజయలక్ష్మీలతో కలిసి ఎమ్మెల్యే మాధవి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కీర్తన ట్రస్ట్ చైర్మన్ మేరిగ విజయలక్ష్మి చేస్తున్న సామాజిక సేవలను ఆమె కొనియాడారు. అనంతరం మాట్లాడుతూ రానున్న రోజుల్లో ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు, వస్తువులు వినియోగంతో పర్యావరణానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ బజారుకు వెళ్లేటప్పుడు జ్యూట్, క్లాత్ బ్యాగులను తీసుకెళ్లాలని సూచించారు. డిప్యూటీ మేయర్ సజీల మాట్లాడుతూ ప్లాస్టిక్ నిషేధం పై యుద్ధం ప్రకటిద్దాం అన్నారు. నగర కమిషనర్ పులి శ్రీనివాసులు మాట్లాడుతూ నగరంలో ప్లాస్టిక్ నిషేధాన్ని పటిష్టంగా అమలు చేస్తామని, నగరాన్ని ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. నగరానికి చెందిన ఏ వ్యాపారి కూడా ప్లాస్టిక్ క్యారీ బ్యాగులను విక్రయించరాదన్నారు. కీర్తన ట్రస్ట్ చైర్మన్ మేరిగ విజయలక్ష్మి మాట్లాడుతూ తమ ట్రస్ట్ తరఫు న ప్లాస్టిక్ రహిత సమాజం కోసం నిరంతరం కృషి చేస్తామన్నారు. ఇప్పటికే వేలాది క్లాత్ బ్యాగులను ఉచితంగా ప్రజలకు పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సిటీబస్సు బాబు, మానం పద్మశ్రీ తదితరులు పాల్గొన్నారు.

వైద్యశాలను ఎమ్మెల్యే తనిఖీ

విశాలాంధ్ర-పొన్నూరు : పట్టణంలోని నిడుబ్రోలు ప్రభుత్వ వైద్యశాలను శనివారం ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ తనిఖీ చేశారు. రోగులకు అందుతున్న సేవలను సూపరింటెండెంట్ డాక్టర్ ఫిరోజ్ ఖాన్ను అడిగి తెలుసుకున్నారు. వైద్యశాల ఆవరణంలో ఉన్న వాటర్ ప్లాంట్, మార్చురీ గది, పాత భవనాలను పరిశీలించారు. వైద్యశాల ఆవరణంలో పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని సూచించారు. కమిషనర్ రమేష్‌బాబు పాల్గొన్నారు.

సోషల్ మీడియా సెక్రటరీగా వెంకటరామిరెడ్డి

విశాలాంధ్ర-తాడేపల్లి : వైసీపీ రాష్ట్ర సోషల్ మీడియా సెక్రటరీగా తాడేపల్లి పట్టణానికి చెందిన మేకా వెంకట్రామిరెడ్డిని నియమించారు. ఈ సందర్భంగా బైపాస్ రోడ్డులో ఉన్న వైసీపీ కార్యాలయంలో ముదిగొండ ప్రకాష్ ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బుర్ర ముక్కు వేణుగోపాల్ స్వామి రెడ్డి, మున్నంగి వివేకానంద రెడ్డి, ముదిగొండ ప్రకాష్, ఉప్పు శీను, భక్తుల దాసు, ఎన్ షణ్ముఖ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల బకాయిలను విడుదల చేయాలి

విశాలాంధ్ర-అమరావతి: ఉపాధ్యాయుల పెండింగ్ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసి వారిని ఆదుకోవాలని ఎస్టీయూ(డి)ఏపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జై కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన అమరావతిలో శనివారం మండల ఎస్‌టియు మహాసభలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి వై ప్రసాదరావు, ఎంఈఓ శివ బాబు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాల దీటుగా ప్రభుత్వ పాఠశా లలో విద్యార్థిని విద్యార్థుల పట్ల చైతన్యతో పాటు అభివృద్ధి పరిచేందుకు ఉపాధ్యాయులు ఎంతగానో దోహదపడాలని వారన్నారు. అనంతరం సమావేశానికి అధ్యక్షులుగా మండల శాఖ అధ్యక్షులు జి.ఆనందరావు అధ్యక్షత వహిం చారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అరుణ రావు మాట్లా డుతూ పిఆర్‌సికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కోరారు. జిల్లా కార్యదర్శి ఎం సాంబశివరావు మాట్లాడుతూ ఉపాధ్యాయ నాలుగు డిఏ లను విడుదల చేయాలని కోరారు. సమావేశంలో మండల పరిధిలోనే ఉపాధ్యాయ ఉపాధ్యాయినీయులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉపాధ్యాయ సమస్యలు యుద్ధ ప్రాతిపదికన పరిష్కార మార్గం వైపు తీసుకెళ్తు యూనియన్ పరంగా నిర్వహించే కార్యక్రమాల్లో భాగస్వాములు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. అనంతరం అమరావతి మండల ఎస్‌టియు గౌరవ అధ్యక్షులుగా అంకం బాజీ బాబు, అధ్యక్షులుగా జి ఆనందరావు, ఉపాధ్యక్షులుగా పిఎస్ కుమారి పిఎస్ శ్రీనివాసరావు, కార్యదర్శిగా ఆదాలు సహాయ కార్యదర్శిగా ఎస్.కె షరాబీ బైరునిషా, మహిళా కార్యదర్శిగా అన్నం వేణుకుమారి, ఆర్థిక శాఖ కార్యదర్శ కుంభా సాంబశివరావు తో పాటు మండల కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా సమావేశం ఎన్నుకోవడం జరిగిందని సాంబశివ తెలిపారు.

బుద్ధిష్టు మ్యూజియం పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య పనుల నిర్వహణ

విశాలాంధ్ర-అమరావతి: మండల పరిధిలోని ఇంటర్నేషనల్ బుద్ధిష్టు మ్యూజియం పరిసర ప్రాంతాలతో పాటు మండల కేంద్రమైన అమరావతిలో వివిధ ప్రాంతాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలను మూడు రోజుల పాటు నిర్వహించనున్నారు. నేషనల్ బుద్ధిష్ట్ ఆఫీసర్లతోపాటు స్థానిక యం.పి.డి.ఓ టీ పార్వతి తదితరులు పాల్గొని ఆయా ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడం వలన ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని మెరుగుపరుచుకోటానికి దోహదపడుతుందని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ పారిశుద్ధ కార్మికులతో పాటు అధికారులు పాల్గొన్నారు

పరీక్షా సామాగ్రి అందజేత

విశాలాంధ్ర-గురజాల: ప్రభుత్వ పాఠశాలలో 10 విద్యార్థులకు పబ్లిక్ పరీక్షల నిమిత్తం పరీక్షా సామాగ్రిని నారాయణ ఎడ్యుకేషనల్ రూరల్ సొసైటీ శుక్రవారం, శనివారాలలో అందించింది. మండలంలోని పులిపాడు, మాదుగుల, పల్లెగుంత, జె ఎం పురం, తేలుకుట్ల పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు పెన్నులు, ఎగ్జామ్ ప్యాడ్లు అందించినట్లు సొసైటీ అధ్యక్షుడు లేళ్ల కృష్ణ తెలిపారు. ఆయా కార్యక్రమాలలో మండల విద్యాశాఖ అధికారి సాంబశివరావు, ప్రధానోపాధ్యాయులు ఎం. శివారెడ్డి ఎం. జయపాల్, సొసైటీ కార్యదర్శి వాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిరుపేదలకు ఇంటి స్థలంతో పాటు

నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలి: సీపీఐ

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నిరుపేదలందరికీ ఇంటి స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేడా హనుమంతరావు డిమాండ్ చేశారు. శనివారం సీపీఐ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం నుంచి నిరుపేదలతో మండల తహశీల్దార్ కార్యాలయం వరకు అర్జీదారులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం కార్యాలయంలో అధికారులకు లబ్ధిదారులతో కూడిన వినతిపత్రాన్ని, అర్జీలను అందజేశారు. ఈ సందర్భంగా మేడా హనుమంతరావు మాట్లాడుతూ నిరుపేదల పక్షాన నిలబడి పోరాడేది సీపీఐ అని ఆయన అన్నారు. అర్హత కలిగిన నిరుపేదలందరికి ఇంటి స్థలాలు ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ఎన్నికల సందర్భంగా ఎన్నికల హామీలలో భాగంగా నియోజకవర్గ పరిధిలో ఉన్న అర్హులైన పేద ప్రజలందరికీ గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు ఇంటి స్థలాలు ఇచ్చి నిర్మాణానికి రూ.4 లక్షలు ఇస్తామని చంద్రబాబు నాయుడు చెప్పారని, కానీ ఇంటి నిర్మాణ సామాగ్రి ధరలు పెరిగిన రీత్యా ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని సీపీఐ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి రెంటాల కుమారి మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీ మేరకు కట్టుబడి అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలాలతో పాటు, నియోజకవర్గ పరిధిలోని ఆయా ప్రాంతాలలో దశాబ్ద కాలంగా ఇల్లు వేసుకుని నివసిస్తున్న వారందరికీ ఇంటి పట్టాలు ఇవ్వాలని లేనిపక్షంలో ప్రభుత్వ భూములలో ఎర్రజెండా పాతి లబ్ధిదారులకు పంచిపెడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకిటి అరుణ్ కుమార్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జంగాల చైతన్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు తన్నీరు ప్రభుదాసు, గుంటూరు జిల్లా ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు మంగా శ్రీనివాసరావు, నియోజకవర్గ నాయకులు తాతారావు, తన్నీరు కుమారి, వద్దే లక్ష్మి, దాసరి కుమారి, జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

పది విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేత

విశాలాంధ్ర - వత్సవాయి : మండలంలోని మక్కపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఆ పాఠశాల పూర్వ విద్యార్థులైన గూడెపు అంజి ఏంద్రాతి రమేష్ లు ప్రస్తుతం పదో తరగతి పరీక్ష రాయబోతున్న 26 మంది విద్యార్థులకు ఆ పాఠశాల ఇంచార్జ్ హెచ్ఎం పిచ్చేశ్వరమ్మ చేతుల మీదుగా పరీక్ష సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు చక్కగా చదువుకొని మంచి మార్కులు సాధించాలని తాను కూడా పాఠశాలలో చదివి మండల స్థాయిలో రెండవ స్థానం తెచ్చుకున్నారని అన్నారు 550 మార్కులు దాటిన ప్రతి విద్యార్థికి 5116 రూపాయలు ఇస్తామని అన్నారు... ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అజ్మీర్ శ్రీనివాసరావు స్టాఫ్ సెక్రటరీ ప్రసాదు డి శ్రీనివాసరావు దుర్గారావు రెడ్డి రేవతి తదితరులు పాల్గొన్నారు

ప్రశాంతంగా ముగిసిన ఇంటర్మీడియట్ పరీక్షలు

విశాలాంధ్ర - కూచిపూడి : ఈనెల 1వతారీకు నుంచి ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు శనివారంతో ముగి శాయి. రెండవ సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షలకు 106 మందికి ఐదుగురు ఆబ్సెంట్ కాగా 101 మంది పరీక్షలు రాసినట్టు సిఎస్ డి సుధాకర్, డివో ఎంవి గంగా ధర్ తెలిపారు. ముగింపు పరీక్ష సందర్భంగా కూడా సిట్టింగ్ స్క్వాడ్ తనిఖీలు నిర్వహించారు. మరొక రెండు రోజులు పాటు బ్రిడ్జి కోర్సులు పరీక్షలు కొనసాగుతాయని అధికారులు పేర్కొన్నారు

పది పరీక్షలకు సర్వం సిద్ధం

విశాలాంధ్ర -కూచిపూడి : ఈనెల 17వ తారీకు నుంచి జరిగే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు మొవ్వ మండలం లో ఆరు కేంద్రాలను సిద్ధం చేసినట్లు విద్యాశాఖ పేర్కొం ది. ఈ పరీక్షలకు 9 ప్రభుత్వ పాఠశాలలు 5 ప్రైవేట్ పాఠ శాలలు కలిపి 530 మంది పరీక్షలు రాస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. బాలురు 307 మంది కాగా 223 మంది బాలికలను పేర్కొన్నారు. మొవ్వ, కూచిపూడి, పెడసనగల్లు, నిడుమోలు, కాజ, కోసూరు పరీక్ష కేంద్రాలు కు సి ఎస్, డివో లతోపాటుకస్టోడియన్ అధికారులను ఇన్విజిలేటర్లను డి.వై.ఇ.వో ఆధ్వర్యంలో నియామకాలు జరిగినట్లు అధికారులు వెల్లడించారు

సమ్మోహనం చిత్రగీతాల గానం

విశాలాంధ్ర - విజయవాడ కల్చరల్ : ఎన్టీఆర్ ప్రణవి మ్యూజికల్ అకాడమీ సాంస్కృతిక సామాజిక సేవా సంఘం ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం కౌతా పూర్ణానందం కళావేదికపై వ్యవస్థాపక అధ్యక్షుడు కారుమంచి రాజు పర్యవేక్షణ లో జరిగిన సినీ సంగీత విభావరి శ్రోతలను హుషారెక్కిస్తూ సమ్మో హనం చేసింది. పెరుమాళ్ళ గురునాథం, నవనీతం సాంబశివరావు, బివి వీరభద్రరావు, మారేపల్లి జోషి, డేవిడ్ రాజు తదితరులు అతిథులుగా హాజరు కాగా గాయనీ గాయకులుగా భారతి, మల్లేశ్వరి, మహేశ్వరి, కుసుమాంజలి, డాక్టర్ బి.ఆర్ సుశీల్ కుమార్, లక్ష్మణ నాయక్, గోవిందు, రాజ్ కిషోర్ తదిత రులు మనసులనుల్లాసపరిచే పలు చిత్రాలలోని ఆణిముత్యాల పాటలను పాడి శ్రోతల హృదయాలను పరవశింప చేశారు. నిర్వహణ ఆర్ రాజు చేశారు.

స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర

విశాలాంధ్ర - తిరువూరు : రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో భాగంగా మండల స్థాయిలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని శాసనసభ్యులు కొలకపొడి శ్రీనివాస్, ఆర్డిఓ మాధురి, ఎంపీడీవో,ఆదేశాలతో శనివారం మండల స్థాయిలో గ్రామాలైన లక్ష్మీ పురం, కాకర్ల, రామన్నపాలెం, జీర్లకుంటచౌటపల్లి, చిట్యాల,ఎర్రమడు,పెద్దవరం,అక్కపాలెం,మల్లెల,కొమ్మిరెడ్డిపల్లి,కోకిలంపాడు,ఏరుకోపాడు,రోలుపడి,మ ంనకుళ్ళ,వావిలాల,గ్రామాల్లో ర్యాలీ నిర్వహించి ప్లాస్టిక్ కవర్లు నిషేధం ప్లాస్టిక్ కవర్ల వాడకం వలన కలిగే నష్టాల గురించి వివరించి నోటీసులు ఇచ్చారు. ఈ కార్యక్రమాలలో గ్రామ సర్పంచులు, ప్రభుత్వ అధికారులు, టిడిపి నాయకులు గ్రామపం చాయతీ అధికారులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - మొవ్వ : స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని పురస్కరించుకొని ప్రతి నెల మూడో శనివారం నిర్వహించే కార్యక్రమాలను మొవ్వ మండలంలోని21గ్రామాలలో ర్యాలీలు , అవగాహన సమావేశాలు నిర్వహించారు. దీనిలో భాగంగానే మొవ్వ పంచాయతీలో సర్పంచ్ తూము పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి మానవహారాన్నిఏర్పాటుచేసి ప్రతిజ్ఞ నిర్వహించారు. అలాగే దుకాణాలవద్దకువెళ్లి ప్లాస్టిక్ కవర్లు విక్ర యించవద్దని వాటి స్థానంలో కాటన్ బ్యాగ్స్ అమ్మా లని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి విమాదేవి, పిఓపిఆర్డి ఎమ్మెస్ కే పరమాత్మ, కార్య దర్శి కె.వి సోమేశ్వరరావు సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు. అలాగే కూచిపూడి గ్రామపంచాయతీ లో సర్పంచ్ కొండవీటి వెంకటరమణ విజయలక్ష్మి, కార్యదర్శి కే పుష్ప నాదం పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

కూచిపూడి : మొవ్వ వియస్సార్ ప్రభుత్వ డిగ్రీ

మరియు పీజీ కళాశాలలో శనివారంప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా డిపార్ట్మెంట్ ఆఫ్ లైబ్రరీ సైన్స్ ఆధ్వర్యంలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ గురించి అవగాహన ర్యాలీ, కళాశాల పరిస రాలలో ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాల తొలగింపు కార్యక్రమాలు చేపట్టారు. విద్యార్థిని విద్యార్థులు పరిసరాలను శుభ్రపరిచారు అదే విధంగా ర్యాలీ కూడా నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. మాధవి, వైస్ ప్రిన్సిపాల్ కె. ఆర్. మంజుల, డాక్టర్ టి.శ్రీకాంత్, అధ్యాపక, అధ్యాపకే తర సిబ్బంది, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

గంపలగూడెం : గంపలగూడెం మండలం నుండి పెనుగొలను శాఖా గ్రంథాలయంలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా ప్లాస్టిక్ నిర్మూలన ,పర్యావరణ సంరక్షణ కార్యక్రమం నిర్వ హించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యస్. లలిత విద్యార్థిని, విద్యార్థులకు ప్లాస్టిక్ వాడుట వలన కలిగే నష్టాలను తెలియచేశారు. వారికి పేపర్ బ్యాగ్స్ ని అందచేశారు. తదుపరి గ్రంథాలయం లో గ్రామ పంచాయితీ, సెంటర్‌లో ఉన్న కిరాణా షాపులు, హెూటల్స్ నందు పలు చోట్ల అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, గ్రామ నాయకులు నంబూరు .శ్రీనివా స రావు, నాగళ్ల. మురళీ , పాఠశాల ప్రధానోపా ధ్యాయులు ఏ. వి. నరసింహరావు గ్రంథాలయ సిబ్బంది జె. శ్రీలత , సచివాలయ సిబ్బంది , ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు, అంగన్ వాడీ ఉపాధ్యాయులు , గ్రామస్తులు పాల్గొన్నారు.

పెదపారుపూడి : మండలాన్ని స్వచ్ఛతగా ఉండటానికి ప్రతి ఒక్కరు తమ తమ గ్రామాలలో

తమ తమ కార్యాలయాల చుట్టూ పరిశుభ్రముగా ఉంచుకోవాలని ఎంపీడీవో టి సీతామహాలక్ష్మి శని వారం అన్నారు. స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర లో భాగం గా మండలంలోని 19 గ్రామ పంచాయతీ పరిధిలో సంబంధిత అధికారులతో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రద్దు చేయాలని అలాగే పారిశుద్ధ్యం, వేసవిలో తాగునీరు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవా లని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఈవోపీఆర్డి వంగ శ్రీని వాస్, వైద్యులు డాక్టర్ శ్రావిక, హెల్త్ సూపర్వైజర్ చంద్రశేఖర్ వైద్య సిబ్బంది, పాల్గొన్నారు.

గుండె శస్త్రచికిత్సతో యువతికి కొత్త జీవితం

- ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ అత్యంత క్లిష్టమైన గుండె శస్త్రచికిత్స
- సెన్నింగ్, బావుల్, ఆర్వీ టు సిపి కాండుయిట్ రిపేర్ శస్త్రచికిత్సలు'

విశాలాంధ్ర - విజయవాడ ఎడ్యుకేషన్ : ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ పీడియాట్రిక్ కార్డియా లజిస్టులు గుండె శస్త్రచికిత్సా నిపుణులు ఒరిస్సా రాష్ట్రానికి చెం దిన యువతికి అత్యంత క్లిష్టమైన శస్త్ర చికిత్స నిర్వహించి కొత్త జీవితాన్ని ప్రసాదించారు. రీనా 20 ఏళ్ల వయస్సులో మరింత నీరసంగా మారి, అతి చిన్నదైనా శారీరక శ్రమ తర్వాత కూడా ఆమెకు తీవ్రమైన శ్వాస సమస్యలు ఎదురయ్యాయి. దీనితో, తల్లిదండ్రులు ఆమెను దగ్గరిలోని మెడికల్ కాలేజీకి తీసుకెళ్లారు. అక్కడ ఆమెకు మొదటిసారి గుండె పరీక్షలు జరిగాయి. క్లిష్టమైన గుండె వ్యాధిని నిర్ధారించి, ఇంకా మెరుగైన చికిత్స కోసం పెద్ద వైద్య కేంద్రానికి వెళ్లాలని సూచించారు. స్నేహితుల ద్వారా విజయవాడ ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ నందు చిన్నపిల్లల గుండె వైద్యం శస్త్రచికిత్సలు నిర్వహించే నిష్ణాతులైన వైద్యనిపుణులు వున్నారని తెలిసి హాస్పిటల్ పీడియాట్రిక్ గుండె వైద్య నిపుణులు డాక్టర్ వాసుదేవ్న సంప్రదించారు. ఆమెకు గుండెలో క్లిష్టమైన సమస్యలు వున్నాయని మూడు రకములైన గుండె సమస్యలతో ఇబ్బందిపడుతుందని వాటిని శస్త్రచికిత్స ద్వారా సరిచేయగలమని నిర్ధారించి సెన్నింగ్ రిపేర్ (ఏట్రియల్ స్విచ్) లెఫ్ట్ వెంట్రికల్ నుంచి అయోటా బావుల్ రిపేర్ ఫోర్ టూ ఆర్ట బఫల్ రిపేర్ రైట్ వెంట్రికల్ నుంచి పల్మనరీ ఆర్టరీ కాండుయిట్ రిపేర్ ఆర్ వి టూ పీ ఎ కండక్ట్ రిపేర్ వంటి శస్త్రచికిత్సలను ఒకే సమయంలో నిర్వహించాలని ప్రణాళిక చేసుకొని శస్త్రచికిత్సకు తీసుకున్నారు. ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ సీనియర్ గుండె శస్త్రచికిత్సా వైద్యనిపుణులు డాక్టర్ శివప్రసాద్ మరియు డాక్టర్ భరత్ సిద్ధార్థ ఆధ్వర్యంలో నిష్ణాతులైన అనస్థీషియా వైద్యబృందం ఆధ్వర్యంలో శస్త్ర చికితను విజయవంతంగా నిర్వహించారు. అస్టర్ రమేష్ హాస్పిటఫ్ కార్డియాలజిస్ట్ డాక్టర్ పోతినేని రమేష్ బాబు వైద్యబృందాన్ని అభినందిస్తూ క్లిష్టతరమైన ఈ శస్త్రచికిత్సకు 12 గంటల సమయం పట్టిందని అరుదైన ఇటువంటి శస్త్రచికిత్సలను నిర్వహించటానికి అనుభవజ్ఞులైన నిష్ణాతులైన శస్త్రచికిత్సా నిపుణులతో మాత్రమే సాధ్యమవుతుందని తెలియచేసారు.ఈ పత్రికా సమావేశంలో ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ పీడియాట్రిక్ కార్డియాలజిస్టులు డాక్టర్ వాసుదేవ్, డాక్టర్ జ్యోతిప్రకాష్, డాక్టర్ కె. అనూష, గుండె శస్త్ర చికిత్సా నిపుణులు డాక్టర్ శివప్రసాద్, డాక్టర్ భరత్ సిద్ధార్థ మరియు మెడికల్ డైరెక్టర్ డాక్టర్ నాదెళ్ల గిరిబాబు పాల్గొన్నారు.

నయనానందకరంగా శ్రీవేణుగోపాల స్వామి కళ్యాణం

విశాలాంధ్ర - గంపలగూడెం : గంపలగూడెం మండలం నెమలి గ్రామంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం "నెమలి శ్రీ వేణుగోపాల స్వామి వారివార్షిక బ్రహ్మోత్సవాల లో భాగంగా శుక్రవారం రాత్రి నయనానందకరంగా శ్రీ రుక్మిణి, సత్యభామ సమేత, శ్రీ వేణుగోపాల స్వామి వారి కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధ లతో ఘనంగా నిర్వహించారు. ఉత్తమ వేద పండితులు శ్రీమాన్ పరాశరం. వికన సాచా ర్యులు, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ తిరునగ రీ. గోపాల ఆచార్యులు, ఆధ్వర్యంలో కళ్యాణ వేడుకలను కమనీయంగా నిర్వహించారు. విజ యవాడ పార్లమెంట్ సభ్యులు కేసినేని. శివ నాద్ (చిన్ని) దంపతులు శ్రీ స్వామివారి కల్యాణా నికి పట్టు వస్త్రాలు సమర్పించారు. తిరువూరు శాసన సభ్యులు కొలీకపూడి. శ్రీనివాసరావు దంపతులు శ్రీ స్వామివారి కల్యాణానికి ముత్యా ల తలంబ్రాలు సమర్పించారు. ఈ జేడీ. లక్ష్మీనా రాయణ దంపతులు పాల్గొన్నారు. కళ్యాణ మహోత్సవంలో భక్తులకు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ , కార్నిర్వాహణాధికారి నేల. సంధ్య అన్ని సౌకర్యాలు కల్పించారు.